VISALAANDHRA Phone No. 5301

ఉదయం

☆☆ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర | సాధారణం | రాష్ట్రం
సంవత్సరానికి | రూ. 4.62 | రూ. 5.00
6 నెలలకు | 13.36 | 15.00
3 నెలలకు | 27.72 | 30.00
సంవత్సరమునకు | 46.35 | 48.00
దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 18 పైసలు
చందావివరాలు

సంపుటి 21 సంచిక 174

విజయవాడ 20-9-71 సోమవారం

6 పేజీలు 15 పై.

దక్షిణ వియత్నాం అధ్యక్షపదవి ఎన్నికల బహిష్కరణకు పిలుపు

సైగాన్, సెప్టెంబరు 19

అక్టోబరు 3 న జరగబోయే దక్షిణ వియత్నాం అధ్యక్షపదవి ఎన్నికలను బహిష్కరించవలసిందిగా దక్షిణ వియత్నాంలోని బౌద్ధ దేవాలయం అధికారులు పౌరులకు పిలుపు ఇచ్చారు.

యూరప్ భద్రత మహాసభ ఏర్పాటుపై ద్విపక్ష చర్చలు

సోవియట్, పశ్చిమ జర్మనీల అంగీకారం

మాస్కో, సెప్టెంబర్ 18

యూరప్ భద్రత మహాసభ ఏర్పాటు సన్నాహాలను త్వరితం చేసేందుకై ఉభయ దేశాలు అవ్యవధానభావితో ద్విపక్ష చర్చలు జరపాలని సోవియట్ యూనియన్, పశ్చిమ జర్మనీలు నేడు అంగీకరించాయి.

పశ్చిమజర్మనీ విదేశాంగమంత్రి వాల్టర్ షీల్ బ్రాంట్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్‌తో రెండురోజులపాటు చర్చించిన అనంతరం విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో యీ విషయాన్ని తెలియచేశారు.

యూరప్ భద్రతపై సమావేశాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాలను త్వరితం చేసేందుకు తమ మిత్రదేశాలతో త్వరలో తెరవెనుకటి సంప్రదింపులు ప్రారంభిస్తామని ప్రకటనలో తెలియచేశారు.

సమావేశంలో అమెరికా, కెనడాలు కూడ పాల్గొనేందుకు తెరవెనుకటి యత్నాలు జరిగాయి.

యూరప్ భద్రతా సమావేశం ఏర్పాటు చేసేందుకు యూరప్ పరిణామాలు అనుకూలంగా వున్నాయని ఉభయ దేశాలు భావించాయి. ఉభయ దేశాల మధ్య అర్థిక సహకారాన్ని మెరుగుపరచుకొనేందుకు సమష్టి సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించాయి. శాంతి, సాంకేతిక, సాంస్కృతిక, క్రీడారంగాలలోగల ఉభయ దేశాల సంబంధాలను విస్తృతపరచుకోవాలని ఉభయదేశాలు నిశ్చయించాయి.

యూరప్ అంతర్జాతీయ ఉద్రిక్తతను కుదించేందుకు పశ్చిమబెర్లిన్ సమస్యపై ఉదిక్క ఒప్పందం త్వరితమైన పద్ధతిన పోర్కొన్నాయి.

యూరప్ కేంద్ర పరిస్థితిని మెరుగుపరచేందుకై అవసరాత్మకమైన తర్కలు గైకొనేందుకు యీ ఒప్పందం ముందుగా కానలసిన వాతావరణాన్ని సృష్టించిందని సంయుక్త ప్రకటనలో పేర్కొనబడింది.

యూరప్‌నుండి సైన్యాలను తగ్గించే విషయమై ఉభయ దేశాలమధ్య కొన్ని అంశాలపై ఒప్పందం కుదిరింది. క్షిప్రమైన యీ సమస్యల పరిష్కారం యూరప్ ప్రదేశంలో శాంతిని సుస్థిరం చేయగలదని ఉభయ దేశాలు ప్రకటించాయి.

బ్రెజ్నెవ్ సంతృప్తి

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్‌తో యాల్టాలో రెండు రోజులపాటు జర్చలు జరిపిన పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి వాల్టర్ షీల్ బ్రాంట్ నేడు దాన్ ఐయలజేసి వెళ్ళారు.

విమానాశ్రయంలో బ్రెజ్నెవ్ సతీమణి విలేకరులతో మాట్లాడుతూ తర్కలు తమకు పూర్తిగా సంతృప్తిని కల్గించాయని చెప్పారు.

సోవియట్-పశ్చిమ జర్మనీ సంబంధాలు మెరుగుపడేందుకు తర్కలు దోహదం చేశాయని ఒక విలేకరి వ్రశ్నించాడు. ఎలాంటి సందేహం లేదంటూ ఈ ప్రయోజనం నెరవేరుతుందని తెలిపారు. తదనమావేశపు ఆత్మవిశ్వాసాన్ని అయన నొక్కి చెప్పారు.

బ్రెజ్నెవ్ పశ్చిమజర్మనీ పర్యటన

బాన్, సెప్టెంబర్ 18

పశ్చిమ జర్మనీ పర్యటించవలసిందిగా బ్రెజ్నెవ్‌ను తాము అందచేసిన ఆహ్వానాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ అంగీకరించారని విల్లీ బ్రాంట్ నేడిక్కడ చెప్పారు.

దేవుని 'ప్రాణం'తో పూజార వ్యాపారం

నాగపూర్, సెప్టెంబరు 18

దేవుని "ప్రాణం" పేరు చెప్పి అమాయక ప్రజలను వంచించేపాటు దగాచేసిన నందిరీపూర్ విఠల్ దేవాలయం పూజార్ల మోసం ఉదంతం గూర్చి నేడిక్కడ తెలియచేయబడింది.

20 ఏళ్ళక్రిందట దేవాలయంలోకి హరిజనుల ప్రవేశాన్ని అనుమతించినప్పుడే - నందిరీపూర్ విఠల్ దేవుని "ప్రాణాన్ని" విగ్రహంనుండి తాము బయటకు తీసి ఆ "ప్రాణాన్ని" ఒక రాగిముండలో దాచామని ఆ దేవాలయం పూజార్లు ప్రచారం చేస్తుండేవారు అమాయక ప్రజలను మోసగించారు.

రాగిముండలో విఠల్ దేవుని "ప్రాణం" వుందని చెప్పి, దాన్ని చూడడానికి వచ్చిన అమాయక భక్తులనుంచి పూజార్లు డబ్బువసూలు చేశారు.

ఆ పూజార్లు 10 ఏళ్ళపాటు ఇలా "దేవుని ప్రాణం"తో వ్యాపారం సాగించారు. తర్వాత ఆ వ్యాపారం గిట్టుబాటుకాక పోయినందున మానుకున్నారు.

దేవాలయంలోకి హరిజనుల ప్రవేశాన్ని అనుమతించిన సందర్భంలో వారు విఠల్ దేవాలయాన్ని బహిష్కరించి పరిశ్చాపాటు ఈ వ్యాపారం చేశారు. రాజకీయ తగ్గేగోడ్డి మళ్ళీ మానుకున్నారు.

విఠల్ భక్తులు సంఘం ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఈ విషయమై ప్రభుత్వానికి రిపోర్టు కూడా ఇచ్చారు.

తెలంగాణా వ్యక్తికే ముఖ్యమంత్రి పదవి

యువకాంగ్రెస్ లెజిస్లేటర్ల అభిప్రాయం

హైదరాబాద్, సెప్టెంబరు 19

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తిని నియమించేటట్లు చూడాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని, ఎదనీ విరమణ చేసిన శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని యువ కాంగ్రెసు లెజిస్లేటర్ల బృందం నేడు కోరింది.

ఈ బృందం సమావేశానికి శ్రీ జి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

తెలంగాణా వ్యక్తిని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించడం ద్వారా శ్రీ బ్రహ్మానందరెడ్డి పదవీవిరమణం తేలారని, అందువల్ల తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తినే ముఖ్యమంత్రిగా చేయాలని బృందం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి కూడ పాల్గొన్నారు.

ప్రజాసమితి శాసనసభ్యుల సమావేశం

కాంగ్రెసులో విలీనంకావాలని తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం చేసిన విజ్ఞప్తిని అనుమతించి త్వరలో కాంగ్రెసులో తిరిగి ప్రవేశించనున్న తెలంగాణా ప్రజాసమితి శాసన సభాపార్టీ సభ్యులు నేడిక్కడ శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశమై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని సమీక్షించారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి రాజీనామాతో సహా తాజా పరిణామాలపై రాజకీయ పరిస్థితిని సమీక్షించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో వున్న యే ఒక్కరిని పార్టీ నూతన నాయకుడిగా ఎన్నుకోవాలని అనేకమంది సభ్యులు వాక్రుచ్చినట్లు తెలుస్తున్నది.

ఉథాంట్ ఆందోళన

ఐ.ఆ.స, సెప్టెంబరు 18

నూయార్క్‌లోని వెంటర్సన్ తీ జి ప్లేటు స్థానాలపై ఇండియా కాల్పులు జరపడంవల్ల బంగ్లాదేశ్‌సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తీవ్ర ఆందోళనను ప్రకటించారు.

ఇండియా కాల్పులు జరిపిందని ఐ. రా. స. పరిశీలకులు తెలిపారని ఉథాంట్ ప్రతినిధి తెలిపారు.

ఆదివాసీ వాలాజాగ్ నుండి కొచ్చిన్ విమానాన్ని ఎర బెండాను సూర్యాపేటలో ఆంధ్రప్రదేశ్ యువజన సమాజ అధ్యక్షులు శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు నుండి తమిళనాడు యువజన సమాజ అధ్యక్షులు శ్రీ జి. సుబ్బరాయన్ స్వీకరించారు.

అయన పక్కనవున్నవారు శ్రీ ఎ. ఎస్. కె. అయ్యంగార్

పశ్చిమ గోదావరి జిల్లాలో ఎర్రజెండా యాత్ర

సర్వత్రా ఘన స్వాగతం

విదురపురం, సెప్టెంబరు 19

హైదరాబాద్ కొనసాగుతున్న ఎర్రజెండా యాత్రకు పశ్చిమ గోదావరిజిల్లాలోని పలుప్రాంతాలలో ఘనస్వాగతం లభించింది.

శ్రీకాకుళం నుండి బయలుదేరిన ఎర్రజెండా బైక్రయాత్ర ఈ రోజు ఉదయం పశ్చిమ గోదావరిజిల్లాలో ప్రవేశించింది.

మార్టేరునుండి బయలుదేరిన ఎర్రజెండా బైక్రయాత్ర జిన్నూరు గ్రామానికి చేరుకొగానే 100 మంది కార్యకర్తలు సైకిళ్ళకో ఎదురెళ్ళి స్వాగతం చెప్పారు.

అనంతరం బైక్రయాత్ర పాలకొల్లుకు చేరుకుంది. పట్టణంలో ప్రధాన వీధులలో ఎర్రజండాను పూరేగించారు.

ప్రదర్శనకు శ్రీ యు. లు. ఐ. యస్. రాజు, వి. వీరభద్రరావు పి. మునయ్య, వి. సుబ్బారావు నాయకత్వం వహించారు. బైక్రయాత్ర ప్రదర్శనను చేలాని మండి ప్రజలు తిలకించారు.

పట్టణంలోని వీధివీధిన ఎర్రజెండాను పూలదండలతో ముంచెత్తారు.

పూలపల్లి, ఐగ్గేశ్వరం, బల్లిపాడు, లంకలకోడూరు గ్రామాల మీదుగా బైక్రయాత్ర భీమవరం తాలూకా వీరవాసరంలో ప్రవేశించింది.

గ్రామ సర్పంచ్ శ్రీ వి. నారాయణరావు బైక్రయాత్రకు స్వాగతం చెప్పి ఎర్రజెండాను స్వీకరించారు.

ప్రదర్శన అనంతరం శ్రీ నారాయణరావు

(మిగతా 2 వ పేజీలో)

ఎర్రజెండాకు సూర్యాపేటలో ఘనస్వాగతం

సూర్యాపేట, సెప్టెంబరు 19

కొచ్చిన్‌వెళ్ళే ఎర్రజెండాకు సూర్యాపేటలో ఘనస్వాగతం లభ్యమయింది.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ కె. కోదండ రామిరెడ్డి, వాసంబేసుకొండ తరపున శ్రీయుతులు కె. ఎస్. కుప్పుస్వామి వి. వెంకటాచారెడ్డి ఎర్ర జెండాను పుష్పదూలాలంకృతం గావించారు.

వాటంబేసు గ్రామంలో సమ్మం వాస్తవ్యులు ఆకగుండానే రు. 50 రు విరాళం యిచ్చారు.

తర్వాత వ్యాయామ మేదానిలో ప్రజాస్థానమైన ఊరేగింపు జరిగింది. తమిళనాడు కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. ఎస్. కె. అయ్యంగార్ జెండా ప్రతిష్ఠాపన చేశారు. తర్వాత బహిరంగసభ జరిగింది. సభలో శ్రీయుతులు స్టాలిన్, నల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఆంధ్ర యువజన నాయకులు, తమిళనాడు యువజన సంఘ నాయకులకు ఎర్రజెండాను అప్పగించారు.

కొచ్చిన్ మహాసభకు 35 మంది విదేశీప్రతినిధులు

బరోడా, సెప్టెంబరు 18

కొచ్చిన్‌లో జరగనున్న కమ్యూనిస్టు పార్టీ మహాసభకు సోవియట్ యూనియన్, తూర్పు జర్మనీ దేశాలనుండి 35 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు.

కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ మొహిత్ సేన్ యీ విషయాన్ని నేడిక్కడ తెలియచేశారు.

గుజరాత్ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ మహాసభ నేడిక్కడ ప్రారంభమయింది. మహాసభకు శ్రీ మొహిత్ సేన్ హాజరయ్యారు.

నిక్సన్ - మావో చర్చల వలన భారత దేశానికి, యితర దేశాలకు ఏర్పడిన ప్రమాదాన్ని గూర్చి కమ్యూనిస్టుపార్టీ మహాసభ చర్చించనున్నదు. నిక్సన్-మావోల చర్చలు భారత స్వాతంత్ర్యానికి పెద్ద ప్రమాదమని కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నదని తెలిపారు. భారత దేశాన్ని ఏకాకిని చేసేందుకే అమెరికా, చైనా, పాకిస్తాన్‌లు ఏకమయ్యాయని అన్నారు.

వివిధ రాష్ట్రాల పార్టీమహాసభలు స్థానిక సమస్యలతోపాటు నిక్సన్-మావో చర్చల ప్రభావం, బంగ్లాదేశ్ గుర్తింపు సమస్య, కాంగ్రెసుపట్ల పార్టీ అనుసరించవలసిన వైఖరిని గూర్చి చర్చిస్తాయని తెలిపారు.

కొచ్చిన్ మహాసభ అనంతరం జాతీయ సభ ఎన్నికల వ్యూహాన్ని పరిశీలించేందుకు కమ్యూనిస్టుపార్టీ మరొకసారి సమావేశ మవ్వగలదన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో అస్థిరపరిస్థితి వెంటనే అంతమవ్వాలని, జాతీయ సభకు త్వరలో ఎన్నికలు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసుపార్టీలోనూ ప్రజాతంత్ర సంఘటనను ఏర్పరచాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నదన్నారు.

వివరాలు అందజేయని వార్తాపత్రికలపై త్వరలో కేసులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

పట్టణ, సమాచారం వార్తా పత్రికల రిజిస్ట్రారు అవసరమైన వివరాలను అందజేయని పత్రికలపై కేంద్ర ప్రభుత్వం త్వరలో కేసులు పెట్టనున్నది. వార్తా పత్రికల రిజిస్ట్రార్ రికార్డులలో 10,281 వార్తా పత్రికలు నమోదై వున్నాయి. వాటిలో 3028 పత్రికలు, 1970 ఫిబ్రవరి లోగా అందజేయవలసిన 1969 సంవత్సరపు వార్షిక వివరాలను అందజేయలేదు.

సమాజంగా 40 శాతం వార్తా పత్రికలు ప్రతి సంవత్సరం నిర్ణయించిన గడువులోగా తమ వివరాలను తెలియజేయడంలేదు. ఇందువల్ల వార్షిక వివరాలను రూపొందించడంలో వార్తా పత్రికల రిజిస్ట్రారు అనేక చిక్కులను ఎదుర్కోవలసి వస్తున్నది.

1970-71 సంవత్సరానికి సంబంధించిన వివరాలను ఎలాంటి ఆటంకం లేకుండా అందజేయవలసిందిగా, వివరాలను అందజేయడంలో విఫలమైన వార్తా పత్రికలకు నోటీసు యివ్వడం జరిగింది. ఆ విధంగా చేయకపోతే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం హెచ్చరించింది.

తెలంగాణాలో సమ్మెకు విద్యార్థుల పిలుపు

హైదరాబాద్, సెప్టెంబరు 19

"తెలంగాణా ప్రజాసమితి అనుసరించిన విద్రోహ వైఖరికి నిరసనగా" సెప్టెంబరు 22 వ తేదీనుండి తెలంగాణా అంతటా సమ్మె చేయవలసిందిగా వివిధ కళాశాల విద్యార్థి ప్రతినిధుల సమావేశం నేడిక్కడ పిలుపిచ్చింది.

సమావేశానికి శ్రీ వి. పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. కాంగ్రెసులో విలీనమవడానికి ప్రజాసమితి చేసిన విజ్ఞప్తిని ఖండిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

విశాఖపట్నం సూపర్ బజారు రద్దు కానున్నదా?

విశాఖపట్టణం, సెప్టెంబరు 19

విశాఖపట్టణం సూపర్‌బజారును రద్దు చేయవలసిందిగా జిల్లాకలెక్టర్ సిపాసీ చేశారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఇటీవల శ్రీ కందర్ల శ్రీరామమూర్తి సూపర్ బజార్ చైర్మన్‌గా నియమించినప్పటినుంచి సూపర్ బజారుకు దాదాపు రు. 16 లక్షలు నష్టంవచ్చిందని తెలుస్తున్నది. ఆయన చైర్మన్‌గా ఉన్న హయాంలో సూపర్ బజార్ విదులు దుర్వినియోగం అయినందువల్లనే ఎక్కువ నష్టాలు వచ్చాయన్న వదంతులు ప్రచారంలో ఉన్నాయి.

సిండికేటు ఏ పార్టీలో విలీనం కాదు

బైపూర్, సెప్టెంబరు 19

పోషణవిస్తుపార్టీ లోనూ, ఇతర పార్టీలలోనూ తమ పార్టీ విలీనంకాదని సిండికేటు ప్రధాన కార్యదర్శి శ్రీ మనూభాయ్ బదేర్ నేడిక్కడ తెలియచేశారు.

పత్రికా విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తమ పార్టీలో చేరాలని పోషణవిస్తుపార్టీ కోరుతున్నట్లయితే అది హర్షించగగిందని భావించే వారు కొందరు తమ పార్టీలో వున్నారని చెప్పారు.

బీహార్‌లో కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం రెట్టింపు

గత 3 సంవత్సరాలలో

దర్భంగా, సెప్టెంబరు 18

గత మూడు సంవత్సరాలలో బీహార్‌లో కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం రెట్టింపు అయింది.

రాష్ట్ర మహాసభలో గత గురువారం ప్రవేశపెట్టిన కార్యదర్శి వివేదికలో శ్రీ జగన్నాథ మిశ్రా యీ విషయాన్ని తెలియజేశారు. 1969లో కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం 25,102 వుండగా, యీ సంవత్సరం 49,335 వుంది.

నిరాహారదీక్ష విరమణకై శ్రీ దోలేకు విజ్ఞప్తి

నాగపూర్, సెప్టెంబరు 11

నిరాహారదీక్షను విరమించవలసిందిగా మహారాష్ట్ర రాజ్య సంపర్క సమితి నాయకుడు శ్రీ దాంబరంతో దోలేకు మహారాష్ట్ర మంత్రి శ్రీ కె. సి. పాటిల్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

షహీద్‌చౌకలోని శ్రీ దోలే ఉన్నచోటికి వచ్చిన మంత్రి శ్రీ పాటిల్ పోలీసులందోళన్లు లేకుండా సవరించారు. అయనతోపాటు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ దేశ్‌ముఖ్ వున్నారు. చేసిన కార్యక్రమం డిమాండ్లు పరిశీలించడానికి అనువైన వాతావరణం సృష్టించేందుకై 11 రోజుల నిరాహారదీక్షను విరమించవలసిందిగా మంత్రి కోరారని శ్రీ దేశ్‌ముఖ్ చెప్పారు.

పోలీసుకాల్పుల్లో అనేకమంది అమాయక ప్రజలు మరణించిన ఘటనపై విచారణకు ప్రభుత్వం ఉత్తర్వు చేయకపుంటే నిరాహారదీక్ష ఉపసంహరించడానికి తాను అంగీకరించడానికి శ్రీ దోలే చెప్పారు.

విచారణ జరిపించే విషయమై తాను రేపు ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌తో చర్చించగలనని మంత్రి శ్రీ పాటిల్ అన్నారు.

వియత్నాం గెరిల్లాలచే 10 హెలికాప్టర్ల కూల్చివేత

యూనియన్ అవధుల్లో విముక్తి సేనల విజయపరంపర

సైగాన్, సెప్టెంబర్ 11

యూనియన్ అవధుల్లో గత ఆదివారంనాడు కంబోడియా సరిహద్దులో జరుగుతున్న పోరు పోరాటంలో దక్షిణ వియత్నాం విముక్తియోధులు మొత్తం 10 అమెరికన్ హెలికాప్టర్లను కూల్చివేశారు. నేడు

(మిగతా 2 వ పేజీలో)

ధనికవైద్యుల పెర్మన్సులకు బలికావలసిందే!
ఊరిపెద్దలతీర్పులో ఉన్నవంటిపనులకు లొంగకతప్పదే!
విధినిర్వేదన రాతినేలపనిచేయుచిత్రనంకాకతప్పదే!
ఆరాతినేలమర్మభారపోయిరాకతప్పదే!
ఎందుకని?
బాలు నిక్షేపం
బంగారుతల్లి

మానవతాసూత్రాల ప్రాతిపదికపై

బంగ్లాదేశ్‌కు రాజకీయ పరిష్కారం

— ఉథాంట్ సూచన

ఐ.ఆ.స, సెప్టెంబరు 19

మానవతా సూత్రాలపై గౌరవం, పురోభివృద్ధి ప్రాతిపదికపై జరిగే రాజకీయ పరిష్కారంద్వారానే బంగ్లాదేశ్ సమస్య పరిష్కారం కాగలదని బంగ్లాదేశ్ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పునరుద్ఘాటించారు.

బర్యాజ్యసమితి కార్యకలాపాల పని తీరు నివేదికను ఎరివరయి బాక్యాలు వ్రాస్తూ ఉథాంట్ ఈ విషయాన్ని పేర్కొన్నారు.

ఇది అంతర్జాతీయ సమస్యగా అయన పేర్కొంటూ రాజకీయ పునరావాసం లేక పోవడంవలన "తూర్పు పాకిస్తాన్" ప్రభుత్వ ప్రయత్నాలను క్రమంగా అడుగడుగునా కలుపుకున్నాయని, ఆ ప్రాంతంలోని తప్పం, ప్రభుత్వ యంత్రాంగంపై యిది ప్రభావాన్ని కలిగా చేస్తున్నదని అన్నారు.

ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలలో "తూర్పు పాకిస్తాన్" సమస్య ఒకటి అని పేర్కొన్నారు. తన పరిశీలన తాత్కాలికంగా యింకా యిలా వ్రాశారు:

శరణార్థులు తిరిగి రమ్మంటూ యాహ్యా ఖాన్ చేసిన విజ్ఞప్తి ఎలాంటి ప్రభావాన్ని చూపలేదు. ఎంతో పెద్దదైన యీ విపత్తును గురించిన ప్రభుత్వాలకు, ప్రజలకు బాధ్యతపైనున్న రీతులూ పరిశీలించి చేయవలసిన బాధ్యత ప్రపంచదేశాలపై వున్నది.

"తూర్పు పాకిస్తాన్"లో తీవ్రమైన ఆహారసమస్యలు కొరత ఏర్పడే ప్రమాదం వున్నది. బలపరచేస్తే ప్రమాదం కూడా వున్నది.

భారతదేశంనుండి శరణార్థులు తిరిగి వచ్చేందుకై రాజకీయ వాతావరణాన్ని మెరుగుపరచడం, సహాయ కార్యక్రమాలు నిర్వహించడం అత్యవసరం అవసరం.

"తూర్పుపాకిస్తాన్"లో గల మానవతా సమస్యలను పరిష్కరించేందుకు పిలుపిచ్చిన రాజకీయ, ఆర్థిక, సాంఘిక వాతావరణం ఆక్రమించి నెలకొని వున్నది

భారత్, పాకిస్తాన్ సంబంధాలు కూడా యీ సమస్యలో భాగంగా వున్నాయి.

నాగపూర్ కాల్పుల ఘటనపై న్యాయ విచారణకు యత్నాలు

నాగపూర్, సెప్టెంబరు 19

ఇటీవల నాగపూర్‌లో పోలీసులు జరిపిన కాల్పుల ఘటనపై న్యాయ విచారణ జరిపించే విషయమై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించారు అని కాంగ్రెస్ నాయకుడు శ్రీ వి. పి. సాథే నేడిక్కడ అన్నారు.

అయన యిటీవలే ధీర్ఘపర్యటన ప్రధానిలో తర్కలు జరిపి యిక్కడకు వచ్చారు.

విదర్భ ప్రాంతంలోని చేనేత కార్మికుల సమస్యలపట్ల ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారని అయన తెలిపారు.

వారిసమస్యలను పరిష్కరించడానికి కేంద్ర స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ వెంటనే తర్కలు తీసుకోవలసిన అవసరమున్నదని ప్రధాని భావిస్తున్నారని అయన చెప్పారు.

ప్రధాని నివాసం ఎదుట కేంద్రోద్యోగుల ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

1968 కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెలో పాల్గొన్న వారిపై యింకా పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణాచర్యలను సంబంధించిన, న్యాయసమ్మతమైన తేను తప్పించి అన్ని సంహరించాలని డిమాండ్ చేస్తూ నేడు ప్రధాని నివాసం యెదుట కేంద్ర ప్రభుత్వోద్యోగులు ప్రదర్శన జరిపారు.

1968 సమ్మె సందర్భంగా ప్రాణాలు కోల్పోయినవారి స్మారకచిహ్నాన్ని ఆవిష్కరించి ఏర్పాట్లైన ప్రభుత్వోద్యోగుల జాతీయ కూటమి ఈ ప్రదర్శనను నిర్వహించింది.

ప్రధాని నివాసానికి సమీపాన్నున్న ట్రాఫిక్ పోలాండ్‌లో 200 మందికిపైగా ప్రదర్శకులు బైఠాయించారు.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై విధించిన శిక్షలను తీసుకోవడమని ప్రభుత్వం చేసిన హామీని నెరవేర్చలేక పోయినందున విచారిస్తున్నామని ప్రదర్శకులు ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

అనేక రాష్ట్రాలలో ప్రత్యేకించి తండ్రి తపాలా, రైల్వేలలోని అనేక వందల మందిపైన కేసులను ఉపసంహరించలేదని ఆ తీర్మానం తెలిపింది.

జీతపు వ్యయ సూచీసవరించి కనీస వేతనాన్ని పెంచాలని, కనుగుణంగా నెలకు 10 రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మూడవ దేశవ్యాప్తంగా నిరసనను నిర్వహించడానికి పిలుపు యివ్వడం జరిగింది. ఆ విధంగా చేయకపోతే ఆందోళనను ఉధృతం చేయవలసి వస్తుందని ప్రభుత్వానికి హెచ్చరిక అర్పించారు.

కేరళ మంత్రి మండలిలో కమ్యూనిస్టుమంత్రులమార్పు

గోవిందన్‌నాయర్, థామసలకు స్థానం; రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా శ్రీ బలరామ్ ఎన్నిక

కొచ్చిన్, సెప్టెంబరు 18

కేరళ మంత్రివర్గంలోని ముగ్గురు కమ్యూనిస్టు మంత్రులను ఉపసంహరించుకొని వారిస్థానాలకు శ్రీయం యన్. గోవిందన్ నాయర్, శ్రీ టి. వి. థామస్‌లను నియమించాలని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నేడిక్కడ నిర్ణయించింది.

రాష్ట్ర మంత్రి మండలిలో కమ్యూనిస్టు మంత్రులైన శ్రీయుతులు యన్. ఇ. బలరామ్, పి. యస్. శ్రీనివాస్, పి. కె. రాఘవలను రాజీనామా చేయవలసిందిగా నేడిక్కడ సమావేశమైన రాష్ట్ర కమ్యూనిస్టు సమితి 7 గంటల దర్పాటు అనంతరం ఆదేశించింది.

ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్‌తో సహా రాష్ట్ర మంత్రివర్గంలో కమ్యూనిస్టు పార్టీకి ప్రస్తుతం నలుగురు సభ్యులున్నారు.

శ్రీ గోవిందన్‌నాయర్ ప్రస్తుతం రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శిగా వున్నారు. శ్రీ గోవిందన్ నాయర్ స్థానానికి ప్రస్తుతం పరిశ్రమల మంత్రి శ్రీయుత శ్రీ యన్. ఇ. బలరామ్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

సమావేశం అనంతరం శ్రీ గోవిందన్ నాయర్ పత్రికలవారితో మాట్లాడుతూ ప్రస్తుత పార్టీ మంత్రులు ముగ్గురు ముఖ్యమంత్రికి రాజీనామాలు సమర్పిస్తారని అన్నారు.

తన స్థానం, శ్రీ థామస్ స్థానానికి వచ్చిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తు జరుపుతున్న ముల్లా కమిషన్ తన నివేదికలో నిర్దోషులని తేల్చి ఇస్తేనా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ నాయర్, ముల్లా కమిషన్ తాము పిర్యాదులను ప్రకటించిన తరువాతనే తాము ప్రమాణ స్వీకారం చేస్తామని చెప్పారు.

ప్రస్తుత మార్పుల ప్రకారం ముల్లా కమిషన్ తన నివేదికను వచ్చే నెలవారం ప్రభుత్వానికి సమర్పిస్తుందని భావించడమైనది.

1957 లో ఎన్నికైన ఐక్యసంఘటన మంత్రివర్గంలో శ్రీ గోవిందన్ నాయర్ వ్యవసాయ మంత్రిగా పని చేశారు. మార్క్సిస్టు సభ్యులు చేసిన అవినీతి ఆరోపణల వలితంగా శ్రీ నాయర్ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

శ్రీ టి. వి. థామస్ ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు. 1957వ సంవత్సరంలో శ్రీ నంబ్యూదిరిపాద్ మంత్రివర్గంలో ఆయన రవాణా, కార్మిక మంత్రిత్వ శాఖలను నిర్వహించారు.

1967 వ సంవత్సరంలో ఎన్నికైన ఐక్యసంఘటన మంత్రివర్గంలో శ్రీ థామస్ పరిశ్రమల మంత్రిత్వ శాఖను నిర్వహించారు. శ్రీ గోవిందన్ నాయర్‌కూడా శ్రీ థామస్ కూడా రాజీనామా చేశారు.

రాష్ట్ర కమ్యూనిస్టుసమితి సమావేశానికి శ్రీ కె. టి. జాకబ్ అధ్యక్షత వహించారు.

కలకత్తా దుర్గపూజకు హడావుడి లేనిస్థితి

కలకత్తా, సెప్టెంబరు 19

ఎప్పుడైనా కలకత్తాలో దుర్గాపూజ గత సంవత్సరాలలో మాదిరి అట్టహాసంగా జరగబోవడం లేదు. దీనికి అనేక కారణాలున్నాయి.

పండుగనాడు తెల్లవారుజామునుండి ఇక్కడి మనుషుల్లో ఎప్పటిలాగా ఉండే ఆనందం కనిపించడంలేదు. ఇదిగాక 90 లక్షల మంది శరణార్థులకు రాష్ట్రానికి మరో పెద్ద భారమైనుంది. యూనిక్లబ్‌లూ, పూజాకమిటీలు సభ్యులు చందాలు సమీకరించడంలేదు. వీరిమధ్యలో పూజలు పెట్టడంలేదు. పరిస్థితి నామమాత్రంగా దుర్గపూజ చేయడం వరకు తగ్గిపోయింది.

ధరలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా పూజలు చేసే ఉద్యోగగతివారికి ఇది మహా భారంగా పరిణమించింది. అత్యవసర సరకులు, నిత్యవసర వస్తువుల ధరలు సంతృప్తికరంగా పూజలు చేయించి పిల్లాపిల్లలకు పండుగ కలిగించాలంటే గుమాస్తా వర్గాలూ, ప్రైవేటు తండ్రులకు తల్లిదండ్రులు తల్లడిల్లుతోంది. ప్రతివారి ఇండ్లలోనూ వీళ్ళంతా మహా హడావుడిగా ఉండేవారు. కాని ఈసారి ఇండ్లు అంటే వాళ్ళకి భయోత్పాతం కలుగుతోంది.

రాజకీయ హింసాకాండ తగ్గుముఖంపట్టినట్లు కనిపిస్తోంది. ఇదంతా తమ పరిస్థితి పరిణామేనని అధికారులకథనం. పూజ సందర్భంగా గతంలో ఎట్టి అరాచకాలూ జరిగేవికావు. పూజ సందర్భంగా ఎట్టి దుర్ఘటనలూ తలపడవద్దని గతంలో నక్సలైట్ నాయకులు తమ కార్యకర్తలకు ఉత్తర్వు చేశారని యు యస్ ఐ విలేకరి రాస్తున్నాడు.

గతంలో పూజ సందర్భంగా బోనస్ సమస్యలకే ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు ఎరిమిరపై ఉండేవి. ఈ సంవత్సరం మాత్రం ప్రభుత్వమే ఈ పూజను ఆరంభిస్తుందని ప్రభుత్వోద్యోగులను లొంగదీసింది. దీనితో ట్రేడ్ యూనియన్లకు కొంత సమస్య ఎదురయ్యింది.

దొంగ సారాయి మరణాలపై విచారణ

బొంబాయి, సెప్టెంబరు 19

ఇక్కడికి 100 కిలోమీటర్ల దూరాన ధోలోరి పట్టణంలో "బోపడీ" (ఫెంది పాలిక్‌తో తయారుచేసే దొంగ సారాయిని యీ ప్రాంతంలో 'బోపడీ' అంటారు.) తాగి 56 మంది మరణించిన దుర్ఘటనపై విచారణకు మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని తెలియవచ్చింది. మహారాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ యీ విచారణ నిర్వహిస్తారు.

పైన్యాధ్యక్షుని వారసునిపై ఊహాగానాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

భారతసైన్యాధిపతి జనరల్ మానెక్‌షా 64 నెలలకాలం పదవి నిరవధిక చేయవలసియున్న దృష్ట్యా, ఆయన వారసుని గురించి రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలలో ఊహాగానాలు జరుగుతున్నాయి.

సైనిక కమాండర్ల నుండి సైన్యాధిపతిని నియమించినట్లయితే ఆ పదవికి నలుగురి పేర్లు ప్రముఖంగా వినవస్తున్నాయి.

లీయారికి ప్రాతిపదికపై చూచినట్లయితే పశ్చిమ మండలం లెఫ్టినెంటు జనరల్ జి. జి. దేవాన్‌ను సైన్యాధ్యక్షునిగా నియమించవలసియున్నది. పదవీ విరమణకాలాన్ని పొడిగించక పోయినట్లయితే సైనిక విజయధనుల ప్రకారం సైన్యాధ్యక్షుని మూడు సంవత్సరాల కాలపరిమితి ముగియకపోయినా 58 సంవత్సరాల వయస్సు నిండగానే ఎదనీ విరమణ చేయవలసియున్నది.

లెఫ్టినెంటు జనరల్ దేవాన్- 1916 లో జన్మించినందున సైన్యాధ్యక్షునిగా నియమించి నట్లయితే ఆయన మూడు సంవత్సరాలపాటు పదవిలో కొనసాగేందుకు అవకాశం లేదు.

పశ్చిమ మండలం లెఫ్టినెంట్ జనరల్ కె. పి. కాండెత్, లెఫ్టినెంటు జనరల్ టిక్కూర్ కన్న రెండునెలలు చిన్నవాడైనప్పటికీ ఆయన కూడా పూర్తిగా మూడు సంవత్సరాలపాటుపదవిలోకొనసాగేందుకువీలులేదు

పోలో 1917 ఫిబ్రవరి 13 న జన్మించిన కేంద్ర మండలం లెఫ్టినెంటు జనరల్ పి. యస్. భగత్‌లో ఎవరిని సైన్యాధ్యక్షునిగా నియమించినప్పటికీ, వారు ఆ పదవిలో మూడు సంవత్సరాలపాటు కొనసాగేందుకు అవకాశం వుంది.

ఎదనీకాలాన్ని పొడిగించక పోయినట్లయితే జనరల్ మానెక్‌షా మూడుసంవత్సరాల కాలపరిమితి ముగియకముందే పదవీ విరమణ చేయనున్నాడు. ఎందుకంటే వచ్చే సంవత్సరం ఏప్రిల్‌నాటికి ఆయనకు 58 సంవత్సరాలు నిండుతాయి.

ధనికులలో అధికంగా రక్తపు పోటు

బొంబాయి, సెప్టెంబరు 18

దేశంలోని ధనవంతులలో 3.9 శాతం మంది, పేదలలో 3.9 శాతం మంది రక్తపు పోటుతో బాధ పడుతున్నారని ప్రముఖ హృద్రోగ నిపుణుడు శ్రీ ఆర్. జె. వకీల్ తెలియచేశారు.

ఆస్పత్రులలో రక్తపు పోటుకు చికిత్స పొందుతున్నవారిలో 31 శాతం మంది, ప్రయివేటు డాక్టర్లవద్ద చికిత్స పొందుతున్న వారిలో 42 శాతం మంది తీవ్రమైన రక్తపు పోటు గల వర్గానికి చెందినవారని తరియజేశారు. మహిళలలో రక్తపు పోటు తక్కువని ఆయన తెలియజేశారు.

హృద్రోగంపై జరిగిన మొదటి వార్షిక సమావేశంలో ఆయన నేడు మాట్లాడుతూ పై విధంగా తెలియజేశారు.

తీవ్రమైన రక్తపు పోటు వల్ల మానవుని జీవితకాలం పది సంవత్సరాలకు తగ్గిపోతుందని ఆయన తెలియజేశారు.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణకు తమిళనాడు పరిశీలన

మద్రాసు, సెప్టెంబరు 19

రాష్ట్రంలోని మొత్తం 374 డెవలప్‌మెంట్ బ్లాకులను తాలూకాలుగా మార్చాలనీ, జిల్లాల సంఖ్యను 14 నుంచి 21 కి పెంచాలని వచ్చిన ఒక ప్రతిపాదనను ప్రస్తుతం తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తున్నది

పనికడిక్క ప్రాంతాలను త్వరితంగా అభివృద్ధి చేసే ఉద్దేశంతోనూ, పరిపాలన సౌకర్యం దృష్ట్యాకూడా తమిళనాడు ప్రభుత్వం పై విషయం పరిశీలిస్తున్నది.

హైదరాబాద్‌లో ఇరాన్ కాన్సులేట్ ఆఫీసు ప్రారంభం

హైదరాబాదు, సెప్టెంబరు 18

ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఆఫీసును ఇరాన్ కాన్సుల్ జనరల్ డా॥ ఎం. టి. మొక్తాదారి నేటి ఉదయం యిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో మాట్లాడుతూ, కాన్సులేట్ ఆఫీసు స్థాపన ముఖ్య ఉద్దేశం యిక్కడ జీవిస్తున్న వేలాది ఇరానీ ప్రయోజనాలను రక్షించడమని దారిదరికంలేకుండా చెప్పారు. దీని స్థాపనవల్ల ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాలు సుదృఢతరం కావడం కూడా జరుగుతుందని ఆయన అన్నారు.

స్థానిక ఇరానీ కవులు ఈ సందర్భంగా తమ కవితలను వదివి వినిపించారు.

అక్టోబరు 12 నుండి టెహరాన్‌లో ఎనిమిది రోజులపాటు జరగబోతున్న ఇరాన్ సామ్రాజ్యం 2500 వ వార్షికోత్సవాలలో పాల్గొంటున్న 45 మంది దేశాధినేతలలో శ్రీ వి. వి. గిరి కూడా ఉన్నారు.

బంగ్లాపోరాటంలో చేరేందుకు ఫ్రెంచి యువకుల సన్నద్ధత

ప్రపంచ ప్రఖ్యాత రచయిత మాలా వెల్లడి

పారిస్, సెప్టెంబరు 18

తూర్పుబెంగాల్ విముక్తి పోరాటంలో చేరేందుకు ఫ్రెంచి యువకులు తమ సంసిద్ధతను తెలియజేస్తూ తమకు లేఖలు వ్రాస్తున్నారని ఫ్రాన్స్ మాజీ సమాచారశాఖ మంత్రి అంద్రూ మాలా నేటి సాయంత్రం యిక్కడ వెల్లడించారు.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మాలా ఫ్రెంచి రేడియోలో ఒక ఇంటర్వ్యూ యిస్తూ యీ విషయాన్ని తెలియజేశారు.

తూర్పు బెంగాల్ విముక్తి పోరాటంలో చేరుతానని వందలాది యువకులనుండి తమకు లేఖలు అందుతున్నాయన్నారు.

మాలా ప్రఖ్యాత చరిత్రకుడు. స్పెయిన్ యుద్ధంలో రిపబ్లికన్ వైమానిక దళాలలోను, రెండవ ప్రపంచ యుద్ధంలోను పాల్గొన్నారు. జనరల్ డిగాల్ మంత్రివర్గంలో తొమ్మిది సంవత్సరాల పాటు సమాచారశాఖ మంత్రిగా పనిచేశారు.

సిక్కిం రాజు విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబరు 18

భారతలోని శరణార్థులు తిరిగి స్వదేశానికి వెళ్ళే విషయంగా అగ్రరాష్ట్రాలు తూర్పు బెంగాల్ సమస్యలకు న్యాయమైన పరిష్కారమార్గాన్ని కనుగొనాలని సిక్కిం రాజు విజ్ఞప్తి చేశారు.

బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థమై సిక్కిం ప్రజల తరపున ఆయన నేడు రాజభవన్‌వద్ద మూడు అంబులెన్స్ వాన్లను అందజేశారు.

భారత్ సార్వభౌమత్వంమేరకు సహాయం అందజేసినప్పటికీ, బంగ్లాశరణార్థులు అనుభవిస్తున్న కష్టాల వల్ల సిక్కిం ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు.

"ఇది కనీవినీ ఎరుగని విషాదం. భారత్ పాకిస్తాన్‌లను మాత్రమే సంబంధించిన సమస్య కాదు. ప్రపంచ మానవాళికే యిది సవాలు" అని ఆయన అన్నారు.

ఎర్రజెండా

(1వ పేజీ తరువాయి)

అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభలో శ్రీయుతులు వి. యస్. రాజు, వి. వెంకటరత్నం, యం. కాళిదాసు, వర్మ, వెంకటరెడ్డి నాయుడు ప్రసంగిస్తూ యాత్ర ప్రాముఖ్యతను, కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని వివరించారు.

రామచంద్రపురం

రామచంద్రపురం, సెప్టెంబర్ 18

17 వ తేదీ మధ్యాహ్నం 3-30 గంటలకు సామర్లకోట నుండి ఎర్రజెండా యాత్ర రామచంద్రపురం చేరుకున్నది. పట్టణం పరిహద్దుల్లో రెండువందల మంది యువకులు పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి నాయకత్వం క్రింద, డ్యాంయువాయిద్యంతో స్వాగతమిచ్చారు. పట్టణ వీధులగుండా, బాణాసంచాకాలుస్తూ వేలాది ప్రజలు చూస్తుండగా ఊరేగింపు జరిగింది వీధోత్సవ సమావేశంలో శ్రీ జి. కోటేశ్వరరావు, శ్రీ కాళీపట్నం తరితరులు ప్రసంగించారు.

అక్కడికి 4 మైళ్ళ దూరంలో వున్న పసలపూడికి, స్థానిక కమ్యూనిస్టు నాయకులు, ఎర్రజెండాను పూలమాలలతో అలంకరించారు.

తర్వాత జైత్రయాత్రాబృందం మాదవరం చేరగానే అనేక మంది యువకులు జెండాలతోను, దప్పుళలోనూ ఎదురువచ్చి స్వాగతం చెప్పారు. గ్రామంగుండా ఊరేగింపు జరిగింది.

జైత్రయాత్రాదళం సాయంకాలం 5 గంటలకు మండపేట చేరగానే 600 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, యువకులు శ్రీ పాలవర్స నరసింహన్నగారి నాయకత్వాన స్వాగతమిచ్చారు. దారిపొడవునా బాణాసంచా కాల్చారు. తప్పెట్లతో ఉత్సాహంగా జరిగిన ఊరేగింపును రోడ్డు కిరువైపులా జనం తిలకించారు. విద్యార్థినులు, కార్మిక స్త్రీలుకూడా ఊరేగింపులో పాల్గొన్నారు. ఊరేగింపు తర్వాత జరిగిన సభలో శ్రీ సుధాకర్ అధ్యక్షత వహించారు.

సాయంకాలం 6 గంటలకు ఎర్రజెండా, ఎడిదగ్రామం చేరగానే 500 మంది యువకులు అందులో ఎక్కువభాగం హరిజనులు, వ్యవసాయ కార్మికులు దప్పుళలతో, బాణాసంచాతో ఎదురొచ్చి స్వాగతమిచ్చారు. గ్రామంగుండా అత్యుత్సాహంగా ఊరేగింపుజరిగింది. వీధోత్సవ సభలో కాళీదాసు, సుధాకర్, తదితరులు ప్రసంగించారు.

తర్వాత దుర్వ గ్రామంలో కమ్యూనిస్టు నాయకులు యాత్రాదళానికి పూలమాలలతో స్వాగతమిచ్చారు, తర్వాత దళం రాజమండ్రి చేరుకొంది.

తూర్పు గోదావరిజిల్లాలో ప్రతిరోజు ప్రజలు ఎర్రజెండాను తమ వీధుల్లోకి తీసుకు రావాలని పట్టుపట్టడంతో, కార్యక్రమం ఆలస్యమయింది. యాత్రాదళం రావడం ఆలస్యమైనా, సామర్లకోటనుండి రాజమండ్రిదాకా ప్రతిరోజూ ప్రజలు మూడు గంటలకుపైగా వేచియుండి, ఉత్సాహంతో ఎర్రజెండాకు స్వాగతమిచ్చారు. తూర్పు గోదావరి జిల్లాలో ఎర్రజెండానిధి యీ కింది విధంగా సమకూరింది.

పిఠాపురం తాలూకా	రు. 30
సామర్లకోట టౌన్	రు. 40
రామచంద్రపురం తాలూకా	రు. 63
రాజమండ్రి	రు. 20

కొచ్చిన్‌కు ఒంగోలు నుండి ప్రత్యేక బస్సు

ఒంగోలు, సెప్టెంబరు 19

కొచ్చిన్‌లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభ సందర్భంగా ఒంగోలు నుండి ప్రత్యేక బస్సు ఎర్పాటు చేయబడింది. బస్సు అక్టోబర్ 4 వ తేదీ సాయంత్రం ఒంగోలులోని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయమునుండి బయలుదేరుతుంది బెంగుళూరు, మైసూర్, బృందావనం, ఊటీ కోయంబత్తూరు, కొచ్చిన్, ఎర్నాకులం, క్విలన్, తిరువనంతపురం, కన్యాకుమారి, కుర్తాళం జలపాతం మీదుగా మధుర, తిరుచునాపల్లి, తంజావూరు నాగపట్టణం, చిదంబరం, పుదుచ్చేరి, మరో బలిపురం, మద్రాసు మీదుగా అక్టోబరు 19 కి ఒంగోలు చేరుకొంటుంది. మొత్తం 14 రోజుల పర్యటనకు ఒక్కొక్కరికి 75 రూపాయలు అవుతుంది. వివరాలకు యం. సుబ్బారావు, విశాలాంధ్ర ఎజంటు, కేరాఫ్ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం, ఒంగోలు చిరునామా.

గీత పనివారల సమావేశం

వరంగల్ జిల్లాలో

వరంగల్, సెప్టెంబరు 17

వరంగల్ తాలూకా ముల్లాపురం, వెంకటాద్రిపేట, తిమ్మాపేట, శ్రీపాతివల్లి గ్రామాలకు చెందిన గీత పనివారు ఈనెల 15 న ముల్లాపురం గ్రామంలో సమావేశమయ్యారు.

ముల్లాపురం సర్పంచ్ శ్రీ రాజేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

గీత పనివారలకు కంట్రాక్టు దోపిడీ చేస్తున్న విషయాన్ని గూర్చి, తత్ఫలితంగా గీతపనివారు ఎదుర్కొంటున్న కష్టనష్టాల గూర్చి వరంగల్‌జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ మాహారావు సమావేశంలో వివరించారు

శ్రీయుతులు కె. గోవిందరెడ్డి, వి. వెంకయ్య, జి. తుంగయ్యలు కూడా ప్రసంగించారు.

ఇటీవల జరిగిన కల్లు దుకాణాల సందర్భంలో గీత పనివారికి వ్యతిరేకంగా పేరు పొడిచిన కరీంనగర్ భూస్వాముల దుర్మార్గాన్ని ఎదిరించి పోరాడాలని సమావేశం నిర్ణయించింది.

గుంటూరు జిల్లాలో ఉద్యోగుల బదిలీలు

బ్రహ్మానందరెడ్డి రాజీనామా దృష్ట్యా జరిగే అవకాశం

గుంటూరు, సెప్టెంబరు 19

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామాతో గుంటూరుజిల్లాలో కొందరు ముఖ్య అధికారులు బదిలీ అవుతారనీ అదేవిధంగా జిల్లా పరిషత్తు సమితులలోకూడా తీవ్రమైన మార్పులు తప్పవనీ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

గత 6 సంవత్సరాలుగా జిల్లాకలెక్టరుగా వున్న శ్రీ యు. వెంకటరత్నం, జిల్లా పోలీసు అధికారి శ్రీ జి. హనుమంతరావుడు సహకార రంగంలో కలెక్టరు, కలెక్టరు పి. ఎ శ్రీ నారాయణస్వామి, అర్. టి. వో. శ్రీ చేమ్ము, వెటర్నరీ అధికారి తదితర జిల్లా అధికారుల బదిలీలు జరగవచ్చని భావిస్తున్నారు.

ముఖ్యమంత్రి తమ వర్గాన్ని జిల్లాలో పటిష్టవంతంగా పుంచుకోవాలికి. 1972 సార్వత్రిక ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోడానికి జిల్లా అధికార్లను సంవత్సరాల తరబడి బదిలీ చేయకుండా అట్టిపుంచారు. కానీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యివ్వడంలో పరిస్థితులు పూర్తిగా మారాయి

జిల్లా పరిషత్తు సమితులలో కూడా పెద్ద మొత్తం మార్పులు జరిగే అవకాశాలు వున్నాయి (వి. వి.)

హైద్రాబాద్, సెప్టెంబరు 16

తెలంగాణా యస్. జి. పి. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. జె. అబ్రహాంను సర్కీసు నుండి తొలగిస్తూ రాష్ట్ర గవర్నరు జారీచేసిన ఉత్తర్వును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు ధృవీకరించింది.

రోడ్ల అభివృద్ధిద్వారా ఉద్యోగాల కల్పన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

జాతీయ రహదార్లను అభివృద్ధిచేసే బృహత్తర కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం చేబడుతున్నది.

దీనివల్ల అనేక వేలమందికి ఉద్యోగాలు లభిస్తాయని యు యస్. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

రవాణా, నౌకా వ్యవహారాల మంత్రిత్వశాఖ ఎనుర్ ప్రణాళికలో 103.64 కోట్ల రూపాయల వ్యయం అయ్యే కొత్త పనులను మంజూరు చేసింది. మరో 116 కోట్ల రూపాయలను గూడా కేటాయించనున్నది.

ఈ పథకం క్రింద కొత్త పనులు, వంతెనలు నిర్మింపబడతాయి

ప్రస్తుతం కేటాయించిన మొత్తంలోని 82 కోట్ల రూపాయలు రోడ్ల పనులకు ఖర్చు చేస్తారు. మిగతాది వంతెనల నిర్మాణానికి వ్యయం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 11.25 లక్షలరూపాయలు ఖర్చుపెడతారు.

ఇందిరాగాంధి మాస్కో పర్యటన ప్రాధాన్యం

— డి. పి. ధార్

కలకత్తా, సెప్టెంబరు 18

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సోవియట్ యూనియన్‌లో జరుపనున్న పర్యటన చాలా అంతర్జాతీయమైనదనీ, అతిముఖ్యమైనదనీ విదేశాంగ మంత్రిత్వశాఖ పదవి నిర్వహించిన కమిటీ అధ్యక్షులు శ్రీ డి. పి. ధార్ నేడిక్కడ చెప్పారు.

ప్రధాని మాస్కో వెళ్ళేముందుగా తాను మాస్కో వెళ్ళడానికి ప్రాముఖ్యత వున్నదా అన్న ప్రతిరాలేఖరి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ ధార్, ప్రధానమంత్రి పర్యటనకు ముందుగా ఎవరో ఒకరు మాస్కో వెళ్ళవలసి వుందన్నారు.

ఇంగ్లండ్‌లోను భారత ప్రభుత్వం గుర్తించడం ఎత్తివేసి అగ్రాజ్యం ఇంగ్లండ్‌లోను గుర్తించడంపై ఆధారపడి వుందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇంగ్లండ్‌లోను గుర్తించే సమస్యపై మేము ఎవరిపైన ఆధారపడలేదు శ్రీ ధార్ అన్నాడు. అది కేవలం తమ నిర్ణయంపైనే ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

కొద్దిపాటి సడలింపులతో అంతర్జాతీయ ద్రవ్యనిధి పరిశీలనలో ప్రచండ కరెన్సీ సంక్షోభ పరిష్కారానికి భారత్ కృషిచేయనున్నది. వర్తమాన దేశాల ప్రయోజనాలను రక్షించే విధంగా ఈ కృషి జరుగుతుంది.

సమాజంలో తీవ్ర పరిణామాలు రావాలి

— శ్రీ గిరి

మైసూరు, సెప్టెంబరు 18

సమాజంలో తీవ్రతరమైన పరిణామాలు రావాలనీ, పేదలకు మరింత సుఖవంతమైన జీవనానికి హామీ ఇవ్వబోవలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ అన్నారు.

ఇక్కడి అంతర్జాతీయ ఆహారసాంకేతిక కేంద్రంలో కొత్త హాస్టల్‌కు ఆయన ప్రారంభోత్సవంచేశారు.

24 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత గూడా జీవించే హక్కు, పనిచేసేహక్కు అనే ఉన్నత ఆదర్శాలను మనం సాధించగా చేయులేక పోవడంవిచారకరమన్నారు. సింగపూర్ పర్యటనముగిసిన వెంటనే ఆగ్నేయాసియా దేశాలసహకారానికిచిహ్నంగావున్న ఈహాస్టల్ ప్రారంభోత్సవంచేస్తున్నందుకు సంతోషంగా వుందన్నారు. ఈ అంతర్జాతీయ హాస్టల్‌లో ప్రదర్శనశాల, స్విమ్మింగ్‌పూల్ మొదలయిన సౌకర్యాలన్నీ వున్నాయి.

అవామీ పార్టీ డిమాండ్

రాజకీయ కార్యకలాపాలపై నిషేధం రద్దుకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

రాజకీయ కార్యకలాపాలపై గల నిషేధాన్ని వెంటనే రద్దు చేయాలని జాతీయ అవామీపార్టీ (వాలీగ్రూపు) డిమాండ్ చేసింది.

జాతీయ అవామీపార్టీ ప్రధాన కార్యదర్శి సుహారూదుర్‌హక్ ఉస్మానీతోసహా రాజకీయ డిటెన్యూ లందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

జాతీయ అవామీపార్టీ, జమైతుల్ ఉలేమె ఇస్లామ్, పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీలతోగూడిన మిశ్రమసంఘటన ఏర్పాటుకు అవామీపార్టీ కార్యవర్గం ఆమోదం తెలిపిందని సాంకేతిక వర్గం తెలియజేస్తున్నది.

మిశ్రమపార్టీలను సంప్రదించి వాయువ్య రాష్ట్రానికి హోదా వరిపాలన గవర్నరును నియమించాలని కార్యవర్గం మరో తీర్మానంలో డిమాండ్ చేసింది. మిశ్రమ పార్టీలతో సంప్రదించకుండా గవర్నరును నియమిస్తే ప్రజలు సంతృప్తిచెందరని అవామీ పార్టీ స్పష్టం చేసింది.

కూల్చివేత

(1వ పేజీ తరువాయి)

కూల్చివేసిన హెలికాప్టర్‌లోని ముగ్గురు అమెరికన్లు హతమయ్యారు. మరొకరు గాయపడ్డారు.

2500 వదరపు కిలోమీటర్ల వైశాల్యంగల ఈ చిక్కటి అడవుల్లో అమెరికన్ సాయుధ దళాలను కీలుబొమ్మ సేనను విముక్తి యోధులు వీరోచితంగా ప్రతిఘటిస్తున్నారు.

కొత్తగా వచ్చిన నష్టాలతో 1961 జనవరినుండి ఇండోచైనాలో హెలికాప్టర్ అమెరికా విమానాల అత్యధికరాశిని వాటితో సంఖ్య ఏడునెలల తొమ్మిదివందలనష్టాలకు అరుకు చేయబడిందని అమెరికాసైనికాధికారులే ప్రకటించారు.

మీకాంగ్ డెల్టాపై విమానాలు యోధుల బలీయమైన కేంద్రాలలో యామిన్ అడవి ఒకటి ఇక్కడ అమెరికా సేనను పెద్దఎత్తున కేంద్రీకరించారు. దక్షిణ వియత్నాం కీలుబొమ్మ వదాతి దళాలకు ఎత్తుగా అమెరికా "సైగ్, గన్ షిప్‌లు" సమీపం నొకాదళ దూరంగ (ప్రఖ్యాతి చెందిన "డిస్ట్రాయర్"లు వెళ్తున్నాయి. ఇక్కడ అనేకమంది కీలుబొమ్మ సైనికులున్నారు. కీలుబొమ్మ సైనికులున్నారు. తమ పక్షాన పోరాడుతున్నారు.

దక్షిణ వియత్నాంలో ఒకే అధ్యక్షుడిపై అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికలకు ముందుగా గెరిల్లాలు తమ శక్తి ప్రదర్శించడానికి పెద్దఎత్తున దాడులు చేయనున్నారని గూఢచారులకాలు తెలిపినట్లు ఎ. పి. వార్తాసంస్థ కథనం.

పలాయనం ప్రారంభం

వియత్నాం సిద్ధాంతానికి పోరు సారాయాన్ని తెచ్చిపెట్టిన ప్రఖ్యాత "వేపాన్" (లావోస సరిహద్దుప్రదేశ) స్థావరంలో ఇండోచైనా విముక్తిదళాల చేతిలో చావుదెబ్బతిన్న 13,500 మంది దక్షిణవియత్నాం కీలుబొమ్మ సైనికులు ప్రస్తుతం అక్కడనుండి ఉత్తర వియత్నాం సరిహద్దులకు పారిపోతున్నారు, ఇటీవల దాడులు మరింత ఉధృతం కావడంతో వీరంతా పలాయనం చిత్తగిస్తున్నారు.

దీనికితోడుగా ఈ ప్రాంతం చుట్టుపట్టూ ఉన్న అమెరికా సేనలలోని రెండు బెటాలియన్లు (ఇందులో 1000 మంది సైనికులు, రెండు డజన్ల లాంగ్‌రేంజ్ 175 యం. యం. తుపాకులు తదితర పరికరాలున్నవి.) కూడా ఉపసంహరించు కుంటున్నాయని ఎ. పి. వార్తాసంస్థ తెలిపింది.

ఈజిప్టు స్థావరాలపై ఇజ్రాయిల్ విమానాలదాడి

కైరో, సెప్టెంబరు 18

నూయెజ్ కాలువ వెంటవున్న ఈజిప్టు సైనిక స్థావరాలపై ఇజ్రాయిల్ పాంటమ్ యుద్ధ విమానాలు రాకెట్లతో యీ రోజు దాడి చేశాయనిసైనికప్రతినిధితెలియచేశాడు.

పాంటమ్ విమానాలు స్థావరాల లక్ష్యాలపై రెండు రాకెట్లను పంపించాయనీ, ఎటువంటి అస్త్ర, ప్రాణనష్టం జరగలేదని ప్రతినిధి అన్నారు.

విమానాలు ఈజిప్టుస్థావరాలపై రాకెట్లను కాలువ తూర్పు భాగానికి పరిమితమైన దూరంలో వదిలాయి.

కాల్పుల విరమణ ముగిసిన తరువాత ఈజిప్టు స్థావరాలపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు దాడి చేయటం యిది ప్రథమం దాడి భారీయ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2. 50 గంటలకు జరిగింది.

ఇజ్రాయిల్ యుద్ధ విమానాలపై ఈజిప్టు విమాన విధ్వంసక దళాలు కాల్పులు జరిపాయనే ఇజ్రాయిల్ ప్రకటన నిరాధారమైనదని ప్రతినిధి అన్నాడు.

ఇజ్రాయిల్—లెబనాన్ సరిహద్దు వద్ద కాల్పులు

ఇజ్రాయిల్, లెబనాన్ సరిహద్దు మధ్య యీ రోజు కాల్పులు ప్రారంభమయ్యాయి.

ఇజ్రాయిల్ దూరాలలో ఇజ్రాయిల్ సైనికులు, పాలస్తీనా గెరిల్లాల మధ్య యీ కాల్పులు ప్రారంభమయినట్లు భావిస్తున్నారు

ఇజ్రాయిల్ కాల్పుల ఆన పొలంలో పని చేసుకుంటున్నవారు గనిరోయాను, కాల్పులకు గురయినవారి బంధువులను కూడా ఇజ్రాయి

కరువు పనుల క్రింద మైలవరంప్రాజెక్టు నిర్మాణం

జమ్మలమడుగు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

జమ్మలమడుగు, సెప్టెంబరు 19

మైలవరం ప్రాజెక్టుకు ఎక్కువ నిధులు కేటాయించి అనావృష్టికి గురైన పేద ప్రజలకు వ్యవసాయ కార్మికులకు కరువు పనుల క్రింద ప్రాజెక్టు పని త్వరితపర్చాలని జమ్మలమడుగు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

కడపజిల్లా జమ్మలమడుగు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ యీ నెల 13వ తేదీన జమ్మలమడుగులో జరిగింది. శ్రీ వై. పెద్ద ఓబులరెడ్డి అధ్యక్షత వహించారు. మహాసభకు 30 మంది ప్రతినిధులు హాజరైనారు.

మహాసభ ప్రారంభంలో సంతాప తీర్మానాలను అమోదించారు. జి. వెంకటరెడ్డి, మోకా వెంకటసుబ్బయ్య, సోయిలీపీలు, హుటే, కోగ్లేకర్, మద్దూరు, సత్యనారాయణ రెడ్డి, కృష్ణేవ్, నూడాన్ నాయకుడు మహాగాన్ మృతికి సంతాప తీర్మానాలు అమోదించారు.

తాలూకాలో పార్టీ కార్యకలాపాల రిపోర్టును కార్యదర్శి శ్రీ మద్దులేటిరెడ్డి వివరించారు. తర్వాత రాజకీయ నివేదిక రిపోర్టును జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యస్. శివరామరెడ్డి, శ్రీ వై. ఈశ్వర రెడ్డి వివరించారు.

తాలూకా కమిటీకి అయిదుగురిని ఎన్నుకున్నారు. తాలూకా కమిటీ కార్యదర్శిగా శ్రీ మద్దులేటి రెడ్డిని, సహాయ కార్యదర్శిగా శ్రీ తల్లం చిన్న సుబ్బాయుడుగార్లను ఎన్నుకొన్నారు. జిల్లా మహాసభకు 7 గురు ప్రతినిధులను, ఇద్దరు సౌహార్ద ప్రతినిధులను ఎన్నుకున్నారు.

తీర్మానాలు

చేనేత కార్మికులు ఎక్కువగా వున్న గ్రామాలలో చౌకడిపోలు ఏర్పాటు చేయాలనీ, తాలూకాలో పెట్టిన పంటలు దెబ్బతిన్నాయి. ఇకమీదట వర్షం వడ్డా ధనికులుగా, కౌనగ తదితర వ్యాపార పంటలు వేయవచ్చును. కాని రైతాంగానికి విరివిగా అప్పులు యిచ్చి వ్యవసాయానికి తోడ్పడాలి. తక్కావీలప్పులు వసూలు నాయిదా వేయాలని మహాసభ తీర్మానాలను అమోదించింది.

తాలూకాలోని పేద రైతాంగానికి విరివిగా అప్పులు యివ్వాలి. ఏలాంటి షరతులు లేకుండా యీ అప్పులు మంజూరు చేయాలనీ, ఈ అప్పులు కూడా ధనిక రైతులకే మంజూరు చేయకుండా బీద రైతులకు మంజూరు చేయాలని ఆ తీర్మానంలో కోరడం జరిగింది.

1000 మందితో బహిరంగసభ

కానుమోలులో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన

కానుమోలు, సెప్టెంబరు 17

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా కానుమోలులో యీ నెల 14 వ తేదీన శ్రీ కె. వెంకటరత్నం అధ్యక్షతన 1000 మందితో బహిరంగసభ జరిగింది.

శ్రీయుతులు గొంది వెంకటేశ్వరరావు (గన్నవరం సమితి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) కొణుగల్ల పెదవెంకట్రాయుడు (సహాయ కార్యదర్శి), ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరిస్తూ ప్రసంగించారు. రేవు తెల్లాపోలులో జిల్లా కమ్యూనిస్టు సమితి మహాసభ సందర్భంగాజరిగే బహిరంగ సభలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం గ్రామ గ్రామాన చౌకడిపోలు పెట్టడం ద్వారాను, కరువు పనులు ప్రారంభించడం ద్వారా ఆహార సమస్యను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

చిన ఓగిరాలలో బహిరంగసభ

కృష్ణాజిల్లా చిన ఓగిరాలలో ఈ నెల 8 వ తేదీ గ్రామ కమ్యూనిస్టుశాఖ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. కమ్యూనిస్టు పార్టీ నాయకులు, సర్పంచ్ శ్రీ ఇండి వెంకట కృష్ణయ్య అధ్యక్షత వహించారు.

ఈ సభలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వేమూరపల్లి శ్రీకృష్ణ, జిల్లా యువజన సంఘాధ్యక్షులు శ్రీ యార్లగడ్డి నాగేశ్వరరావు ప్రసంగించారు.

ముఖ్యంగా కేరళ రాష్ట్రం కొచ్చిన్‌లో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభను గురించి దాని ప్రాముఖ్యత గురించి శ్రీకృష్ణ వివరించారు.

ఒంగోలుజిల్లా హెడ్‌మాస్టర్ సంఘం

ఒంగోలు, సెప్టెంబరు 17

ఒంగోలుజిల్లాలోని హైస్కూలు హెడ్ మాస్టర్లు యీనెల 8 వ తేదీన సమావేశమై సంఘాన్ని ఏర్పరచుకుని, యీ క్రింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు సి. కోటేశ్వరశర్మ అధ్యక్షులుగా, పి. హనుమంతరావు ఉపాధ్యక్షులుగా, వి. యం. సుబ్రహ్మణ్యం పిళ్లై కార్యదర్శిగా, పీఆర్ పాల్ సంయుక్త కార్యదర్శిగా, పున్నారావు కోశాధికారిగా నూతన కార్యవర్గం ఏర్పడింది.

ఒకే కుటుంబ సభ్యులు ముగురి హత్య

విడ పోతుండగా తలలు నరికిన ఘాతుకం

పెద్దాపురం, సెప్టెంబరు 19

తూర్పు గోదావరిజిల్లా, పెద్దాపురం తాలూకా గుడివాడ గ్రామంలో యీ నెల 12వ తేదీ అర్ధరాత్రివేళ, నిరోజా మారయ్య, సత్యానందం, రామం అనే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులను వ్యక్తిపోతుండగా ఎవరో తలలు నరికి హత్య చేశారు.

పెద్దాపురం పోలీసులు శవాలను ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టమునకు పంపారు. ఈ హత్యలను పురస్కరించుకుని అనుమానంపై కొందరిని అరెస్టు చేశారు. దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గ్రామంలో వున్న పాత కక్షలే యీ హత్యలకు కారణమని భావిస్తున్నారు. (వి. వి.)

పౌదిలి సమితి అధ్యక్షుని వద్దకు టీచర్ల రాయబారం

ఒంగోలు, సెప్టెంబరు 17

ఒంగోలుజిల్లా పౌదిలి సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) ప్రతినిధి వర్గం యీ నెల 9 న సమితి అధ్యక్షుడి, వి. డి. ఓ. ను కలుసుకొని అనారోగ్యత సమస్యలపై మెమొరాండం యిచ్చారు.

రెండుగంటల దర్శ అనంతరం ఒక నెలలో ఆయా సమస్యలను పరిష్కరిస్తామని సమాధాన మిచ్చారు.

ప్రతినిధివర్గంలో సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. మీరా సాహెబ్, అధ్యక్షులు శ్రీ ఎం. వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్లుగా కనీ వినీ ఎరుగని కరువు పరిస్థితి

ఒంగోలుజిల్లా గిద్దలూరు తాలూకాలో

గిద్దలూరు, సెప్టెంబరు 10

ఒంగోలుజిల్లా గిద్దలూరు తాలూకాలో యీ సంవత్సరం నెల్పడిన కరువుపరిస్థితులు గత 30సంవత్సరాలలో ఎప్పుడూ ఏర్పడలేదు. తాలూకాలో 20వేల ఎకరాలలో వరినాట్లువడనే లేదు. కంభం చెరువు క్రింద వడిన కొద్దిపాటి వరినాట్లు ఎండిపోతున్నాయి. చెరువులోబలు కూడా నీరులేక ఎండిపోతున్నాయి.

ఇక్కడ వర్షపాతం తక్కువైనందున ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కరువు వస్తూనే వుంది.

1965 వ సంవత్సరంలో సంభవించిన కరువు పరిస్థితుల దృష్ట్యా 53 గ్రామాలకు, 1968 లో తాలూకా అంతటికి ప్రభుత్వం కిస్తు రిమిషన్ యిచ్చింది. ఇంతేకాక ప్రతి సంవత్సరం కొన్ని పంటలు ఎండిపాడై పోతున్నాయి. కొన్ని గ్రామాలలో కరువు పరిస్థితి ఏర్పడుతూ వుంది.

తాలూకాలో ఎక్కడా దాపులో నీరు లేదు. లోతు చేయించిన ప్రయోజనం కలగడం లేదు. పశితంగా మిరప తోటలు, చీనీ తోటలు కూడా ఎండి పోతున్నాయి. వ్యవసాయ పనులు లేవు. అప్పులు పుట్టడం లేదు.

ప్రభుత్వం కరువుపరిస్థితిని గుర్తించి రు. 70 వేలు అప్పు మంజూరు చేసింది. ఇంకో లక్షరూపాయలు మంజూరు చేయవచ్చునని అంటున్నారు. ఇది ఎంతమాత్రం చాలదు.

ప్రభుత్వం నగిలేరు ప్రాజెక్టునకు, తుర్రిమెళ్ళ పంపింగ్‌స్కీమ్ సప్లై కాలువ నిమెంటు లైనింగు పనులు మూసు మాసాలైనా ప్రారంభించలేదు. వెంటనే ప్రారంభించాలి.

గత 3 నెలలో జొన్నలబస్తా రు. 60/- నుండి రు. 100/- అమ్మ, బియ్యం రు. 100/- నుండి రు. 140/- అమ్మ, సజ్జలు రు 56/- నుండి రు. 90/- కి పెరిగాయి. కందినప్పుడు రు. 2.25 నుండి రు. 3.00 అమ్మ పెరిగిపోయింది.

పై పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం కరువు పనులకై రు. 10 లక్షలు మంజూరు చెయ్యాలి. మంజూరు అయిన పనులను వెంటనే ప్రారంభించాలి. ఎస్టిమేటుఅయిన పనులు ప్రారంభించాలి, ప్రతి పంచాయితీలోను ఒక చౌకడిపో పెట్టాలి, మోటదావులు లోతు చేయించేందుకు ప్రతి రైతుకు రు. 500 అప్పు, సబ్సిడీలు యివ్వాలనీ, యీ కార్యక్రమాన్ని అమలుజరిపించుకోడానికి ప్రజాతంత్రవాదు లందరూ ఆందోళన చెయ్యాలని తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ తుమాసల బసవయ్య విజ్ఞప్తి చేశారు.

గుడివాడ ఆర్.టి.సి. కండక్టర్‌పై చెకింగ్ ఇన్‌స్పెక్టర్ దౌష్ట్యం

విచారణకై డిమాండ్

గుడివాడ, సెప్టెంబరు 15

గుడివాడలో ఈ నెల 12 వ తేదీ 1.15 గంటలకు బయల్దేరిన గుడివాడ-కోడూరు బస్సును మాదవరంవద్ద టికెట్ చెకింగ్ ఇన్‌స్పెక్టరు శ్రీ మాలనీ యీ తనిఖీ చేసి కండక్టరువద్ద ఎలాంటి లోపం లేకపోయినా సమాధానం నెలాగైనా రేటులో యిరికించాలనే వుద్దేశంతో తనను చూసి కండెక్టరు టిక్కెట్లు యివ్వనట్లు నోట్ మెంట్లు యివ్వమని ప్రయాణీకులను బలవంతం చేశాడు, కానీ అందుకు ప్రయాణీకులు నిరాకరించారు.

తర్వాత కండక్టరునే ఆ విధంగా రాసి ఇవ్వమని చెప్పాడు. కండక్టరుబది అన్యాయం అని అందుకు తిరస్కరించడంగా అతనికి అనేక విధాల బెదరించి. ప్రయాణీకులు యీ అక్రమాన్ని ఎదుర్కొనే ప్రయత్నించగా చెకింగ్ ఇన్‌స్పెక్టరు దౌర్జన్యంగా కండక్టరును బస్సులోనుండి కిందకు తోసివేశాడు. కండక్టరు వద్దవున్న క్యాష్ బ్యాగ్‌లోని డబ్బంతా చెల్లాచెదురుగా క్రింద పడిపోయింది. అంతా ఎరిన తర్వాత లెక్కపూరగా రు. 40 లు తగ్గాయి. జరిగిన వివరాలన్నీ కండక్టరు అవనిగడ్డ పోలీసుస్టేషన్‌లో రిపోర్టు చేసినట్లు తెలుస్తున్నది.

ఇన్‌స్పెక్టరు దౌర్జన్యంవల్ల స్పృహ కోల్పోయిన కండక్టరుకు కోడూరు ప్రైవేటు హెల్తు సెంటర్ డాక్టర్ ప్రథమ చికిత్స చేశారు.

ఈ ఇన్‌స్పెక్టరు ప్రమోషన్ వచ్చే వరకు ఆంధ్రా నేషనల్ వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా కార్యదర్శిగా పనిచేశాడు

ఇప్పటికీ యీయన ఎంప్లాయీస్ యూనియన్ ప్రాబల్యం తగ్గించేందుకై ఈ విధంగా కండక్టరును దౌర్జన్యంతోనైనా బి. ఎస్. టి. యు. సి. వైపు త్రిప్పేందుకుయత్నిస్తున్నాడు.

కనుక ఈ ఘటనపై విచారణ జరిపి శ్రీ మాలనీపై వెంటనే తగ్గ తీసుకోవలసిందిగా కృష్ణాజిల్లా ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ పెల్లింకి సుబ్బారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

భారత-సోవియట్ శాంతిసంధికి ముప్పు

గుడ్లవల్లేరు ఇస్కస్ చే

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 17

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇస్కస్ శాఖ ఆధ్వర్యాన యీ నెల 11 వ తేదీన జరిగిన సమావేశంలో భారత-సోవియట్ శాంతి సంధిని బలపరుస్తూ తీర్మానించారు. ఇస్కస్ శాఖ అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి ఆశ్వత్థ నారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశ ప్రారంభంలో జాతీయ అవార్డు పొందిన మాంటిసోరీ ఉన్నత పాఠశాల (విజయవాడ) ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మను ఇస్కస్ శాఖ తరపున సన్మానం జరిగింది.

సమావేశంలో విజయవాడ సిటి కమ్యూనిస్టు కమిటీ నాయకులు శ్రీ తమ్మిని బోత రాజు తమ రష్యా పర్యటన అనుభవాలను వివరించారు. తర్వాత లయోలా కళాశాల అధ్యాపకులు శ్రీ వి. వి. కృష్ణారావు సోవియట్ యూనియన్, అమెరికా జీవన పరిస్థితులకంగల భారతమ్యాన్ని వివరించి, సోవియట్ సమాజంలో వి వైశిష్ట్యాన్ని కొనియాడారు.

కోటేశ్వరమ్మకు సన్మానం

స్థానిక జూనియర్ కళాశాలలో శ్రీమతి వి. కోటేశ్వరమ్మ కు కళాశాల కమిటీ డైరెక్టరు శ్రీ సూరంపూడి దాసరాజు అధ్యక్షతన సన్మానసభ జరిగింది. గుడ్లవల్లేరు, కపులరం ఎరిసర ప్రాంత ఉపాధ్యాయులందరు ఈ సభలో పాల్గొన్నారు.

శ్రీమతి కోటేశ్వరమ్మ కు రజిత సరస్వతీ విగ్రహం, నూతన వస్త్రాలు ఉపాధ్యాయుల తరపున బహూకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. వి. సుబ్బారావు కోటేశ్వరమ్మ ప్రతిభను కొనియాడారు.

తనకు చేసిన సన్మానానికి శ్రీమతి కోటేశ్వరమ్మ కృతజ్ఞత తెలిపి, మాంటిస్సోరీ విద్యావిధానాన్ని గురించి వివరించారు.

విద్యార్థిసంఘ స్థాపన

స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థి సంఘ ఎన్నికలు యీ నెల 13 వ తేదీన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. వి. సుబ్బారావు అధ్యక్షతన జరిగాయి.

శ్రీయుతులు కె. నారాయణరావు అధ్యక్షులుగా, వై. వి. నరసింహారావు కార్యదర్శిగా ఎన్నికయారు. విజయవాడ లయోలా కళాశాల అధ్యాపకులు శ్రీ వి. వి. కృష్ణారావు విద్యార్థి సంఘాన్ని ప్రారంభిస్తూ విద్యార్థుల కర్తవ్యంపై ప్రసంగించారు.

విశాలాంధ్ర వారపత్రికకు 15 సంవత్సర చందాలు

హైదరాబాద్, సెప్టెంబరు 17

గుంటూరుజిల్లా మాచర్ల సోవియట్ యూనియన్ ఏజెంటు శ్రీ చల్లా శ్రీరాములు ఏపాలాంధ్ర వారపత్రికకు 15 సంవత్సర చందాలు చేర్పించి చందా మొత్తం జమ కట్టారు.

ధవళేశ్వరంవద్ద హరిజనుని హత్య

రాజమండ్రి, సెప్టెంబరు 19

ఇక్కడికి నాలుగుమైళ్ళ దూరంలోగల ధవళేశ్వరం పి.డబ్ల్యు.డి. బంగాలావద్ద ఈనెలకు తేదీ శ్రీకాడిపాక సింహాచలంఅనే హరిజనుణ్ణి వేమగిరిగట్టును చెందిన మరికొందరు హరిజనులు తీవ్రంగా కొట్టారు. శ్రీ సింహాచలం గాయపడగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడినారు. అయినా అతను 4 వ తేదీనే మృతిచెందాడు

పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా 11 మందిని అరెస్టు చేయడం జరిగింది.

సర్పవరం 12వ వార్డు ఉపఎన్నిక

సర్పవరం, సెప్టెంబరు 19

పశ్చిమ గోదావరిజిల్లా సర్పవరం 12వ వార్డు ఉప ఎన్నికలో శ్రీ సెంబూ సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

నామినేషన్లు వేసిన ముగ్గురిలో ఇద్దరు ఉపసంహరించు కున్నారు. (వి. వి.)

12 వ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ సందర్భంగా

విశాలాంధ్ర పాఠకులకు సదవకాశం

1-8-71 నుండి 30-9-71 లోగా

సంవత్సర చందా ఒకేసారి చెల్లించువారికి

దినపత్రిక	తగ్గింపు రేటు	ప్రస్తుత రేటు
ఏజెంటుద్వారా	రు. 44-35	(55-44)
పోస్టుద్వారా	రు. 48-00	(60-00)
వారపత్రిక		
ఏజెంటుద్వారా / పోస్టుద్వారా	రు. 9-60	రు. 12-00

పార్టీ శాఖలు కార్యక, రైతు, యువజన, మహిళా సంఘాలు, గ్రామ సర్పంచ్‌లు, అభిమానులు, ఈ సదవకాశాన్ని తప్పక వినియోగించుకోగోరుతున్నాం.

మేనేజరు : 'విశాలాంధ్ర'

విజయవాడ-4.

లెనిన్ రచనలు

	పేజీలు	రు. పై.
1. ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	365	1-40
2. మార్క్స్-ఎంగిల్స్-మార్క్సిజం	620	2-70
3. శాంతియుత సహజీవనం	175	0-90
4. విప్లవ పదజాలం	198	1-20
5. గ్రామీణ పేదలకు	103	0-20
6. సోషలిస్టు భావ శాస్త్రము-సంస్కృతి	96	0-25
7. మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్టలక్షణాలు	94	0-20
8. మేడే విప్లవకార్మికవర్గ మేడే చర్య	36	0-50
9. సామ్రాజ్యవాదమూ సోషలిజంలో చీలిక	24	0-30
10. అతివాద బాల్య చాపల్యమూ, పెటీ బూర్జువామనస్తత్వమూ	44	0-60

పోస్టేజి అదనం

పుస్తకాలకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్ — విజయవాడ-2

విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ — హైదరాబాద్

ADMAKR

రేడియో

మంగళవారం సెప్టెంబరు 21

శక 1893 ☆ భాద్రపదం 30

విజయవాడ

357.1 మీ. [840 కిలోసైకిళ్లు]

ఉదయం : 6.00 వందేమాతరం, సుప్రభాతం; ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 సూక్తిముక్తావళి; 6.45 పొలంపనులు; 6.55 గోలువాద్యం; 7.02 అం: వా: 7.04 విశాఖ సంగీతము; 7.05 తె. వా. 7.15 లయవిన్యాసం; 7.30 వాద్యబృందం; 7.45 సంగీత శిక్షణ. జూనియర్లకు; 8.00 హిం. వా: 8.10 అం. వా: 8.20 వయోలిన్; 9.00 హిం. వా: 9.02 అం. వా: 9.04 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 చిత్రతరంగిణి; 12.30 తె.వా: 12.40 కార్మికుల కార్యక్రమం; 1.10 పసిపిల్లలు; 1.20 చిత్రతరంగిణి; 1.30 పసిపాపాజీ; 2.00 అం. వా: 2.10 వాతావరణ సూచన; 2.11 ఉన్నత పాఠశాలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 టి. వి హెచ్. కృష్ణమాచార్యులు. వయోలిన్; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపం - భాగవతం నుండి; 6.25 వ్యవసాయసారాంశం; 6.30 సల్లాపం; 7.02 అం. వా: 7.04 విశాఖ సంగీతం; 7.05 తె. వా: 7.15 గ్రామీణ రేడియో గోష్ఠి; 7.45 యువవాణి; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 డి. పసుపతి - గాత్రం; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. [740 కిలోసైకిళ్లు]

ఉదయం : 6.00 వందేమాతరం; 6.02 అం. వా. 6.04 మంగళధ్వని, కార్యక్రమవివరణ 6.10 భక్తిరంజని; 6.40 సూక్తిముక్తావళి; 6.45 గానసుధ; 7.02 అం. వా: 7.04 కార్యక్రమ వివరణ; 7.05 తె. వా: 7.15 గాత్రం; 7.45 ఆంగ్ల ప్రసారం; 8.00 హిం. వా: 8.10 అం. వా: 8.20 వి.వలె; 9.00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం : 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 చిత్రతరంగిణి; 12.20 హిందీలో పాఠము; 12.30 తె. వా: 12.40 కార్మికులకార్యక్రమం; 1.10 వాద్యసంగీతం; 1.30 వి. రిలే; 2.00 అం. వా: 2.10 వాతావరణసూచన, ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 టి. వి హెచ్. కృష్ణమాచార్యులు. వయోలిన్; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపం - భాగవతం నుండి; 6.25 వ్యవసాయసారాంశం; 6.30 సల్లాపం; 7.02 అం. వా: 7.04 విశాఖ సంగీతం; 7.05 తె. వా: 7.15 గ్రామీణ రేడియో గోష్ఠి; 7.45 యువవాణి; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 డి. పసుపతి - గాత్రం; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి

మద్రాసు - (బి)

211.3 మీ. [1420 కిలోసైకిళ్లు]

ఉదయం : 6.55 వందేమాతరం, మంగళధ్వని; 6.30 విశ్వ విద్యాలయాలు; 6.55 విశాఖ సంగీతం; 7.02 అం. వా: 7.04 విశాఖ సంగీతం; 7.05 తె. వా: 7.15 తె. హరిహరం అయ్యర్ - వీణ; 7.45 అంజలి గీతం; 8.00 హిం. వా: 8.10 అం. వా: 8.20 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 12.30 తె. వా: 12.40 వాద్యసంగీతం; 12.50 మెల్లిశై; 1.00 కార్యక్రమ వివరణ; 1.02 అం. వా: 1.04 పాశ్చాత్యసంగీతం; 1.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 గాత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉ. వా: 6.25 వ్యవసాయదారులకు వార్తావిశేషాలు; 6.30 గ్రామ సీమలు; 7.00 అనగ అనగ - కథావిక 7.05 తె. వా: 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.45 లలిత సంగీతం; 8.00 చిత్రగీతావళులు; 8.15 చిత్రసీమ; 8.30 అయ్యవ్యాసం; 8.45 నాటిక; 8.45 హిం. వా: (కడప మాత్రమే): 9.00 అం. వా: 9.15 వి. వలె; 10.30 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

217.4 మీ. [1380 కిలోసైకిళ్లు]

ఉదయం : 6.30 వందేమాతరం, 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్; 7.00 హిం. వా: 7.02 విశాఖ సంగీతం; 7.05 రేడియో కళాశాల; 7.30 నేటి కార్యక్రమం; 7.35 లలిత సంగీతం; 7.50 ఝుంఝుంపి తర్జ; 8.00 హిందూస్థానీ సంగీతం; 8.15 విశాఖ సంగీతం 8.20 ఫిల్మ్ గానే; 8.50 ఉ. వా: 9.00 ఖయాల్; 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 2.00 హిందూస్థానీ సంగీతం; 2.10 హిం. వా: 2.20 ఫిల్మ్ గానే; 2.30 త్రివేణి (హిందీ); 3.00 హిం. వా: 3.02 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 హిందూస్థానీ సంగీతం; 5.45 చిత్రసీమ; 6.05 హిం. వా: 6.10 రంగుల తెర - తెలుగులో కదంబ కార్యక్రమం; 6.40 ఫిల్మ్ గానే; 7.00 హిం. వా: 7.02 నేటి కార్యక్రమం; 7.05 జర్జాటక సంగీతం; 7.20 ఆంగ్లం; 7.50 త్రిశారంగ సమీక్ష; 8.00 హిం. వా: 8.02 ప్రసంగం (హిందీ); 8.15 రేడియో న్యూస్ రీల్; 8.25 సుగమ సంగీతం; 8.45 హిం. వా: 9.00 ఫిల్మ్ గానే; 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.30 జన గణ మన, ప్రసార సమాప్తి.

పశ్చిమ బెంగాల్ లేఖ

పి. సి. సి. రద్దు; నహార్ వర్గంపై గట్టిదెబ్బ

(ఐ. పి. ఏ)

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గం రద్దు చేయడం మాజీ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ విజయసింగ్ నహార్ నాయకత్వానగల మితవాదవర్గంపై దాపుదెబ్బ. ఉద్యమ "దురదృష్టకరం, ప్రజాస్వామ్య వ్యతిరేకం, అవివేకం" అని ఈ వర్గం భావిస్తోంది.

ప్రత్యేకించి ప్రజాసంఘాల్లో పనిచేసే అతివాదవర్గాలు కేంద్ర నిర్ణయాన్ని హర్షించాయి. కాంగ్రెస్ చీలిక దరిమిలా లాక్కాలిక ప్రాతిపదికపై ఎన్నికలు చేసిన గత పి. సి. సి. స్థానే కొత్త తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేయాలని ధాత్ర పరిషత్ (విద్యార్థిసంఘం), యువజన కాంగ్రెస్, ఐ. యన్. టి. యు. సి. (ఐ.ఎన్.టి.యు.సి.లో కాంగ్రెస్ పోషిస్తున్నవర్గం నిర్జీవమైన శక్తిగా వుంది) కోరుతూ వచ్చాయి గత పి. సి. సి. ని ఏర్పాటు చేసిన ప్రయోజనానికి కాలం తీరిందని, పార్టీ కార్యక్రమం అమలుకు ఆ కమిటీ అవరోధంగా వుందని వీరు భావిస్తున్నారు.

పార్టీ అర్గనైజేషన్ ఎన్నికలు చాలా కాలంగా జరపవలసి వున్నప్పటికీ, బంగ్లాదేశ్ పరిస్థితి దృష్ట్యా ఇప్పుడు అర్గనైజేషన్ ఎన్నికలు జరపడం సాధ్యపడనందున, కొత్త అడహాక్ (తాత్కాలిక) కమిటీలను ఏర్పాటు చేయడం అవసరమని ఈ అతివాద వర్గాలు కోరుతూ వచ్చాయి. కాంగ్రెస్ సభ్యత్వంలో 60 శాతంపై అక్రమాయిషీ కలిగివున్న విద్యార్థి, యువజన విభాగాలు కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ శ్రీ డి.పి. ఛటర్జీ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులుగా వుండాలని కోరాయి. మార్క్సిస్టుపార్టీ ప్రచారిస్తున్న ఉగ్రవాద వెల్లువను, మతవాదులు, మితవాద అభివృద్ధి నిరోధకులు దాడిని నిరోధించేందుకు వామపక్ష, ప్రజాతంత్ర పక్షాల విధానం ఏర్పడవలసి వుందని పశ్చిమ బెంగాల్ పరిస్థితుల్లో అవసరమని అయన కోరుతున్న కారణంగా ఆయన ఆధ్వర్యంలో పనిచేయాలని కోరుతున్నారు.

పార్టీలో పేళ్ళాడివున్న మితవాద వర్గం అందుకు అంగీకరించలేదు. ఈ వర్గం నుండి తీవ్ర వ్యతిరేకతవల్ల పి. సి. సి. సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదు.

కాంగ్రెస్‌లోని పరిమాణాలవల్ల వచ్చిన మితవాదులు, అతివాదులు ఒకే విధమైన వ్యాఖ్య చేయడం అసక్తి దాయకమైనది "శ్రీమతి ఇందిరాగాంధి నియంతృత్వం క్రింద అధికార కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్య యుతంగా పనిచేయడం ఇంకెంతోకాలం సాధ్యపడదని" సిండికేట్ నాయకుడు శ్రీ పి. సి. సేన్. మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ప్రమోద్ దాస్ గుప్తా ఉభయులూ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్‌లోకి దొడ్డుక రావడానికి గుప్త పెట్టుబడిదారి వర్గాలు చేస్తున్న ప్రయత్నాలను నమ్ము చేయడానికి, పార్టీని సర్దిన మార్గంలో పెట్టడానికిగాను పి. సి. సి. రద్దుచేసి, లాక్కాలిక కమిటీని నియమించడం అవసరమైందని ఎన్నికబెంగాల్ కాంగ్రెస్‌లోని అతివాద వర్గాలు భావిస్తున్నాయి. జనసంఘ్ స్వాతంత్రవంటి మితవాద పార్టీలు రాష్ట్రంలో నామమాత్రం. కాబట్టి. కాంగ్రెస్‌లో నడుచుటకి సంపాదించడానికి ఇప్పుడా వ్యాపారవర్గాలు అర్రులు చూస్తున్నాయి. ఈ పరిణామాన్ని నిరోధించేందుకు వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు దక్కకతైరు అతివాద వర్గాలు కాంగ్రెస్ లోపల పట్టుబడుతున్నాయి.

కార్యవర్గ విస్తరణకు భంగపాటు చెందిన మితవాదవర్గం శక్తిని తక్కువగా అంచనా వేయకూడదు. పార్టీ పునరుత్తేజనం పేరుతో వృద్ధులను తీసివేస్తున్నారని, ఇది దేశ్యాపిత అక్షణంగా వుందని వీరు భావిస్తున్నారు.

పి. సి. సి. ని రద్దుచేసి లాక్కాలిక కమిటీని నియమించడం అసార్థాలతో కూడినదని వారు అభిప్రాయ పడుతున్నారు. వృద్ధులను తోసివేయడానికి వివిధ రాష్ట్రాల్లో అడ్‌హాక్ కమిటీలు ఏర్పాటు అవుతాయని కూడా రమువారు వర్గం భావిస్తోంది.

ఈ పరిణామాన్ని విహరించేందుకు ఈ మితవాద వృద్ధతరం. ఇతరరాష్ట్రాల తోటి తమ సమకాలీనులతో సంప్రతింపులు ప్రారంభించింది. డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ తమ నాయకత్వం పై తిరుగుబాటు చేయడం, డాక్టర్ సింగ్ వైఖరిని శ్రీ కామరాజ్ బలపరచడంతో సిండికేట్‌లోని చీలికను కూడా వారు ఆసక్తితో చూస్తున్నారు.

ఈ సి

విశాలాంధ్ర

1971 సెప్టెంబరు 20 సోమవారం

మరో ముఖ్య ఒప్పందం

సోవియట్ యూనియన్‌లోని మధ్యాసియా రిపబ్లిక్‌ల నుండి భారతదేశం సాలీనా 15 నుండి 20 నేల టన్నులవరకు నేలు నికం ప్రత్తిదిగుమతి చేసుకోనుంది. ఈ మేరకు ఒప్పందంపై సంతకాలు జరిగాయి. శాస్త్రీయ సాంకేతిక, సాంస్కృతిక రంగాలలో సహకార విస్తరణకై మరో ఒప్పందం కుదిరింది.

ఉభయ దేశాల మధ్య సంబంధాలలో ఇవి ముఖ్యమైన ఒప్పందాలు. ఆగస్టు 9 న సంతకాలు జరిగిన భారత్-సోవియట్ "శాంతి, స్నేహ సహకార ఒడంబడిక"లో ఉద్దేశించిన 6, 7 నిబంధనలకు అనుగుణంగా ఈ రెండు ఒప్పందాలు కుదుర్చుకోబడ్డాయి.

ప్రత్తి కొరత పేరుతో దేశంలో మిల్లులు మూతపడుతున్నాయి. కార్మికులు నిరుద్యోగం పాలవుతున్నారు.

మన వస్త్రాలకు మంచి మార్కెట్ వున్న బ్రిటన్ ఇప్పుడు మన దిగుమతులపై ఏకపక్షంగా సర్‌ఛార్జి విధించి మన ఎగుమతులను దెబ్బతీయ పూనుకుంది.

ఇట్టి పరిస్థితులలో సోవియట్‌తో కుదిరిన ఒప్పందం ఫలితంగా మన మిల్లులకు అవసరమైన ప్రత్తి లభించటమేకాక మన వస్త్రాలకు సోవియట్ తదితర దేశాల్లో మార్కెట్ హామీ ఏర్పడుతుంది.

భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి మొదటినుండి హృదయపూర్వకమైన తోడ్పాటు నందిస్తున్న దేశం సోవియట్ యూనియన్. స్వావలంబనకు ఉపకరించే భారీ ఇంజనీరింగ్, భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ, యంత్రనిర్మాణ పరిశ్రమ, మందులు, శస్త్రచికిత్స పరికరాల పరిశ్రమల స్థాపనకేగాక, భారతీయ సాంకేతిక నిపుణులకు, ఇంజనీర్లకు శిక్షణనివ్వడానికి స్నేహ హస్తాన్ని అందించిన దేశం సోవియట్.

సూరత్ షుగర్, జెత్పూర్ సమిష్టి వ్యవసాయ క్షేత్రాలకు కళల సహాయాన్ని చ్చి ఆహారోత్పత్తి పెంపుకు మార్గం చూపింది. సోవియట్ ట్రాక్టర్లు మన వ్యవసాయాభివృద్ధికి ఎంతగానో సహాయపడుతున్నాయి.

వీటికన్నా ముఖ్యమైనది నూతన పరిశ్రమ. భారతదేశంలో నూతన చుక్కేలేదని ఆంగ్లో- అమెరికన్ నిపుణులు బుకాయిస్తే పుష్కలంగా నూనెన్నీటిపాలను చూపింది సోవియట్ యూనియన్.

భారతదేశాన్ని తమ చెప్పుచేతల్లో అట్టిపెట్టుకొని ఆసియాలో పెత్తనానికి కేంద్రంగా ఉండాలని చూచే సామ్రాజ్యవాదుల కుట్రలను భగ్నం చేసింది భారత్-సోవియట్ మైత్రి.

1953 నుండి ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాలు, వాణిజ్యం బలపడసాగాయి. వాణిజ్యం కోటి 30 లక్షలనుండి 1969 కి రు. 372 కోట్లకు పెరిగింది. అమెరికా తర్వాత భారతవాణిజ్యంలో రెండవ పెద్దదేశం సోవియట్.

సోవియట్‌తో మన వాణిజ్యం యాభయి మారకంలో జరుగుతున్నది. అంటే ఎగుమతుల ద్వారా చెల్లింపు జరుగుతుంది. ఇది మన పారిశ్రామికాభివృద్ధికి దోహదకారి.

ఇతర సోషలిస్టు దేశాలతోను భారతదేశ వాణిజ్యం నానాటి అభివృద్ధి చెందుతోంది. హంగరీతో వాణిజ్యాన్ని 50 శాతం పెంచుకోవాలని కూడా ఒప్పందం కుదిరింది.

ద్రవ్య సంక్షోభంలో చిక్కుకున్న అమెరికా తన సంక్షోభాన్ని తోటి పెట్టుబడిదారీ దేశాలతోపాటు భారత్ వంటి బహుళ దేశాలపైకి కూడా నెట్టడానికి చూస్తోంది. ఈ విషవలయం నుండి భారత్ బయటపడాలంటే అమెరికాతో మనఆర్థిక వ్యవస్థను ముడిపెట్టడాన్ని మానుకోవడం ఎంతైనా అవసరం.

పరస్పర లాభదాయకం, గౌరవం ప్రాతిపదికగా సోషలిస్టు దేశాలతో సంబంధాలు పెంచుకోడానికి భారత్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాల్సి వుంది

చిలీ : విజయాలు, సమస్యలు, అవకాశాలు

లాటిన్ అమెరికాలోని చిలీలో 1970 నవంబరు 4 న ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రజా ఐక్యసంఘటన ప్రభుత్వం అనేక ప్రజానుకూల కార్యక్రమాలు చేపట్టింది. కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, రాడికల్ డెమోక్రటిక్ పార్టీ, ఇండిపెండెంట్ డెమోక్రటిక్ యూనైటెడ్ పీపుల్స్ యాక్షన్ పార్టీలు ఈ కార్యసంఘటనలో భాగస్వాములు.

ఎన్నికల్లో గెలిచిన వెంటనే ప్రభుత్వ అధికారం చేపట్టి 11 న నేషనల్ కాంగ్రెస్ ఉమ్మడి సమావేశంలో రాజ్యాంగ సవరణ అత్యంత ప్రాధాన్యత కలది. అధ్యక్షుడు ఫ్రెయి జూలై 15 న దీనిపై సంతకం చేశారు. చిలీకి స్వాతంత్ర్యం రాగి నమాట వర్గీకరణను అమెరికా ఆధిపత్యం నుండి తొలగిస్తామని కార్య సంఘటన ఎన్నికల్లో యిచ్చిన వాగ్దానమును దీనితో నెరవేరింది.

జాతీయకరణ లాభాలు

రాగి గనుల జాతీయకరణ, ఆర్థిక విముక్తికొరకు చిలీ జరుపుతున్న పోరాటంలో అన్యుత్కృష్టమైన సంఘటన. చిలీలో అమెరికన్ పెట్టుబడులు నూరుకోట్ల డాలర్లు వుంటే అందులో 60 శాతం ఒక్క రాగి పరిశ్రమలోనే వుంది. ముడి రాగిని జయప్రదమేగాక, పుడ్డేపేక్ అమెరికన్ కంపెనీలు రెండు - అనకొండా, కెన్నికోట్ - అపారమైన లాభాలు ఆర్జిస్తున్నాయి. ఉదాహరణకు 1969 నుండి 1970 వరకు మాకు 60 కోట్ల డాలర్ల లాభాలు తరలించుకు వెళ్ళారు. ఇవి లక్ష 80 వేల ఇళ్ళు నిర్మించడానికి సరిపోయేవని, తీవ్రంగా వున్న ఇండ్లకొరత సమస్య తగ్గేదని స్థానిక అర్థశాస్త్ర నిపుణులు అంటున్నారు.

అధ్యక్షుడు అలెండీ చెప్పినట్లుగా చిలీకి అదాయాన్ని అర్పించే ముఖ్యమైన వస్తువు రాగి. విదేశీ మారక ద్రవ్యార్జనలో 80 శాతం - సాలీనా 80 కోట్లు డాలర్లు దీనివలనే లభిస్తున్నది. కాబట్టి ప్రభుత్వ నిర్మాణ కార్యక్రమానికి, పారిశ్రామికీకరణ ఎత్తుగడలకు, సర్వత్ర వ్యవసాయ సంస్కరణ (క్షేత్రాల యాంత్రీకరణ) లకు, విద్య, ఆరోగ్య పథకాలకు విస్తరణకు, ఆహారోత్పత్తి నిమిత్తం దిగుమతులకు రాగి అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం కీలకమైనది. రాగిగనుల జాతీయకరణ, దాన్ని ఇంకా అభివృద్ధి చేయవలసిన చిలీ ఎదుర్కొంటున్న అనేక సమస్యల్లో ముఖ్యమైనది.

రాగి గనుల జాతీయకరణకై చిలీ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నారు. ఇప్పటికి అది రాజ్యాంగ సవరణ, అంతర్జాతీయ న్యాయ శాస్త్రానికి అనుగుణంగా నెరవేర్చబడింది.

విదేశీ కంపెనీలేమీ అధ్యంతరం చెప్పడానికి వీల్లేదు. నష్టపరిహారం 30 సంవత్సరాలలో చెల్లించబడుతుంది. నిరుపయోగమైన పరికరాలు, అదనపు లాభాలు, 1955 నుండి ఆదాయంగా దోచుకున్న లాభాలు పోను, 1970 డిసెంబరు 31 నాటికి ఆ కంపెనీల పుస్తకాలలోని నిలవ ప్రకారం నష్టపరిహారం లెక్కగట్టి అదుకోబడింది. ప్రత్యేకంగా దానిండబడిన ట్రిబ్యునల్ విచారణలు ప్రాథమిక అంతరాలు తీయడం చేశారు.

జాతీయకరణ ప్రాథమిక చర్య మాత్రమే. అత్యంత కీలకమైన ఈ గని పరిశ్రమను విస్తరించడానికి, సరిగా పనిచేయించడానికి ప్రజలు, కార్మికులు పూనుకోవాలి. 1970 లోని 6 లక్షల 80 వేల టన్నుల ఉత్పత్తిని రు సంవత్సరంలో 8 లక్షల టన్నులకు పెంచాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడంలో అనేక చిక్కులు (మూడు విదేశీ యాజమాన్యం ఏర్పరిచినవే) వున్నాయి.

కార్మిక పథకం

ప్రతిశోల పునర్నిర్మాణం ప్రధానంగా. ఉత్పత్తి పెరుగుదలపైనే ఆధారపడి వున్నది చిలీ జనరత్నము, ఐక్యసంఘటన పార్టీలు భావిస్తున్నాయి. ఉత్పత్తి విస్తరించడమేగాక చిలీ యునైటెడ్ ట్రేడ్ యూనియన్ సెంటర్‌కూడా పిలుపు నిచ్చింది "వ్యవసాయం, పరిశ్రమ, గనుల్లో ఎవరుబాధ్యులో: స్థితిలో వున్నట్లయితే, అది పరమాలను భగ్నం చేస్తామని, ఆర్థిక విధ్వంసకరణ చేస్తామని, అధికలాభాపేక్షను, ఆహార పదార్థాల దొంగ నిల్వలను ప్రోత్సహిస్తామని చెబుతూ దేశాన్ని బలిపెడుతున్న వారికి ఉపయోగపడుకుంది. దేశంలోని అభివృద్ధి నిరోధకులు, క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీలోని మితవాద శక్తులు చేపట్టిన ఈ సూత్రం ఉద్యమాన్ని నమ్మ చేయడానికై కార్మికులు, ఇతర వర్గాలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, రైతులు, సాంకేతిక నిపుణులు, రచయితలు, కళాకారులు, మేధావులు మన ఎదుగుదలకు విద్రోహ దుర్యోధనపై పోరాడటానికి ముందుకు రావాలి" అని ప్రెస్ యూనియన్‌ల పిలుపులో స్పష్టీకరించాయి.

ఉత్పత్తి పెంచడంపేరిట ప్రైవేటు, ప్రభుత్వ రంగాలు రెండింటికి ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో ఉత్పాదక కమిటీలు, ప్రైవేటు యాజమాన్య సంస్థల్లో విహార కమిటీలు ఈ కృషిని నిర్వహిస్తున్నాయి. ఎత్తకాలు నెరవేర్చడాన్ని అత్యంత క్రమశిక్షణతో పనిచేయడాన్ని ఉత్పాదక కమిటీలు అజమాయిషీ చేస్తున్నాయి. విహార కమిటీలు ఉత్పత్తి పెంచడానికి. యాంత్రీకరణ పరికరాల సరిస్థితిని, ముడిసరుకులను సరఫరాలను, కంపెనీ ఆర్థిక పరిస్థితిని పరిశీలించి అనేక తగవులు, లోపాలు విచారించడానికి కృషిచేస్తున్నాయి.

ప్రభుత్వం పాడిరంగం చేపట్టిన ఫ్యాక్టరీలలో కార్మికులు యాజమాన్యంలో పాల్గొని పని చేస్తున్న ఫ్యాక్టరీలలో వచ్చిన పరిణామాలను ఇట్టి. చిలీ ఉత్పాదక ఎస్టేట్లను ప్రభుత్వ నూతన వైఖరి ఏ విధంగా తోడ్పడింది తెలుసుకోవచ్చు. ఉదాహరణకు, హాసూ సివరో లోహపరిశ్రమ ఉత్పత్తి 36 శాతం, ఎస్. ఐ. ఎ. పి. పెక్సుపెర్ ఫ్యాక్టరీ ఉత్పత్తి 40 శాతానికి పైగా పెరిగింది.

ప్రకృతి వైపరీత్యాలు, తోడుగా కనివిని ఎరుగని వరదలు, తీవ్రతర వరదలు, ఆ తర్వాత తీవ్రమయిన బూకంపం విధేయత నష్టం కలిగించాయి. అయితే వారిలోని ఉత్సాహం, కష్ట కాలంలో వారి సహనమును మిత్రులు యిస్తున్న సహాయ సహకారాలు చిలీ ప్రజ అసాధారణమైనవి.

అభివృద్ధి నిరోధకుల కుట్రలు

ప్రజా ఐక్యసంఘటన ప్రభుత్వ పథకాలను కేవలం ప్రకృతి వైపరీత్యాలనుండే అవరోధం ఏర్పడలేదు. ప్రగతిశీల శక్తులను, అభివృద్ధి నిరోధకులకు మధ్య పోరాటం తీవ్రతరం అవుతున్నది.

క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టికి చెందిన మాజీ దేశాధ్యక్షుడు ఫ్రెయ్ రాజ్యసభలోనుండి ఎడ్ మండో పెరెజ్ అధ్యక్షుడు హత్యను అభివృద్ధి నిరోధక శక్తులు అవకాశంగా తీసుకొని ప్రభుత్వంపైన, ఐక్యసంఘటనపైన దుమారానికి పూనుకున్నాయి. ప్రభుత్వ బలము పడిపోతోందనే దెబ్బతీయడానికి హేయమైన పథకాలు, బెదిరింపులతోనే ఆగక వాడు సాక్ష్యాలైన అబ్బి పద్దకు అను అనుసరిస్తున్నారు.

ఐక్యసంఘటన ప్రభుత్వ కార్యక్రమంలోని అనేక అంశాలను జరపకుండా క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీలోని మితవాద శక్తులు చేపట్టిన ఈ సూత్ర ఉద్యమాన్ని నమ్మ చేయడానికై కార్మికులు, ఇతర వర్గాలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, రైతులు, సాంకేతిక నిపుణులు, రచయితలు, కళాకారులు, మేధావులు మన ఎదుగుదలకు విద్రోహ దుర్యోధనపై పోరాడటానికి ముందుకు రావాలి" అని ప్రెస్ యూనియన్‌ల పిలుపులో స్పష్టీకరించాయి.

ఉత్పత్తి పెంచడంపేరిట ప్రైవేటు, ప్రభుత్వ రంగాలు రెండింటికి ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో ఉత్పాదక కమిటీలు. ప్రైవేటు యాజమాన్య సంస్థల్లో విహార కమిటీలు ఈ కృషిని నిర్వహిస్తున్నాయి. ఎత్తకాలు నెరవేర్చడాన్ని అత్యంత క్రమశిక్షణతో పనిచేయడాన్ని ఉత్పాదక కమిటీలు అజమాయిషీ చేస్తున్నాయి. విహార కమిటీలు ఉత్పత్తి పెంచడానికి. యాంత్రిక పరికరాల సరిస్థితిని, ముడిసరుకులను సరఫరాలను, కంపెనీ ఆర్థిక పరిస్థితిని పరిశీలించి అనేక తగవులు, లోపాలు విచారించడానికి కృషిచేస్తున్నాయి.

ప్రభుత్వం పాడిరంగం చేపట్టిన ఫ్యాక్టరీలలో కార్మికులు యాజమాన్యంలో పాల్గొని పని చేస్తున్న ఫ్యాక్టరీలలో వచ్చిన పరిణామాలను ఇట్టి. చిలీ ఉత్పాదక ఎస్టేట్లను ప్రభుత్వ నూతన వైఖరి ఏ విధంగా తోడ్పడింది తెలుసుకోవచ్చు. ఉదాహరణకు, హాసూ సివరో లోహపరిశ్రమ ఉత్పత్తి 36 శాతం, ఎస్. ఐ. ఎ. పి. పెక్సుపెర్ ఫ్యాక్టరీ ఉత్పత్తి 40 శాతానికి పైగా పెరిగింది.

(మిగతా 3 వ పేజీలో)

కందుకూరు తాలూకాలో ఎర్రజెండా జైత్రయాత్ర

కందుకూరు, సెప్టెంబరు 19

ఒంగోలుజిల్లా కందుకూరు తాలూకా ఉంగుటూరులో ఎర్రజెండా ప్రవేశిస్తుండగానే, తాలూకా యువజన నాయకులు శ్రీ దివి శంకరయ్య, రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ రాపూరి వెంకయ్య స్వాగతం యిచ్చారు.

రైతుసంఘ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎనిమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, వి. వరదరాజు, కార్యదర్శి కె. నవనీతరెడ్డి తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి కె. రామారావు, వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి దాసరి కోటయ్య, కందుకూరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి టి. రామారావు, సహాయకార్యదర్శి వి. రామకృష్ణ, విద్యార్థులు, యువకులు మొత్తం 30 మంది ఎర్రజెండాలతోను, డప్పు వాయిద్యాలతోను వ్యాగన్ కార్యక్రమంలో వాల్గొన్నారు.

ఎర్రజెండాను ఉంగుటూరు వీధులలో ఊరేగించిన అనంతరం, ఒంగోలు తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ దివి శివశంకర్ అధ్యక్షతన జరిగిన సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. ఎంకోడేరావు ప్రసంగించారు. తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ దివి శంకరయ్య ఎర్రజెండాను ఆవిష్కరించారు. శ్రీ వట్టిపాటి వెంకటేశ్వర్లు, శ్రీ కాదుసేని వెంకటేశ్వర్లు తేనీటి విందుచేశారు.

మధ్యాహ్నం 12 గంటలకు ఎర్రజెండా జైత్రయాత్ర కందికావాడ చేరుకోగానే జరిగిన సభలో గాదె కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ ఎనికపాటి నారాయణ అధ్యక్షతన సభ జరిగింది. సభలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ ఎ. ఎంకోడేరావు ప్రసంగించారు. తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ దివి శంకరయ్య ఎర్రజెండాను ఆవిష్కరించారు. శ్రీ వట్టిపాటి వెంకటేశ్వర్లు, శ్రీ కాదుసేని వెంకటేశ్వర్లు తేనీటి విందుచేశారు.

మధ్యాహ్నం 12 గంటలకు ఎర్రజెండా జైత్రయాత్ర కందికావాడ చేరుకోగానే జరిగిన సభలో గాదె కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ ఎనికపాటి నారాయణ అధ్యక్షతన సభ జరిగింది. సభలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ ఎ. ఎంకోడేరావు ప్రసంగించారు. తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ దివి శంకరయ్య ఎర్రజెండాను ఆవిష్కరించారు. శ్రీ వట్టిపాటి వెంకటేశ్వర్లు, శ్రీ కాదుసేని వెంకటేశ్వర్లు తేనీటి విందుచేశారు.

మధ్యాహ్నం 3 గంటలకు ఎర్రజెండా జైత్రయాత్రలో పాల్గొన్న వారందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 గంటలకు కందుకూరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి టి. రామారావు, సహాయకార్యదర్శి వి. రామకృష్ణ, విద్యార్థులు, యువకులు మొత్తం 30 మంది ఎర్రజెండాలతోను, డప్పు వాయిద్యాలతోను వ్యాగన్ కార్యక్రమంలో వాల్గొన్నారు.

ఎర్రజెండాను ఉంగుటూరు వీధులలో ఊరేగించిన అనంతరం, ఒంగోలు తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ దివి శివశంకర్ అధ్యక్షతన సభ జరిగింది. సభలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ ఎ. ఎంకోడేరావు ప్రసంగించారు. తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ దివి శంకరయ్య ఎర్రజెండాను ఆవిష్కరించారు. శ్రీ వట్టిపాటి వెంకటేశ్వర్లు, శ్రీ కాదుసేని వెంకటేశ్వర్లు తేనీటి విందుచేశారు.

సింగరాయకొండ వేడుకోగానే, సింగరాయకొండ కార్యకర్త కవ్వినపల్లి శ్రీ ఎ. ఎంకోడేరావు దప్పుల వాయిద్యంతో వచ్చి, ఎర్రజెండాకు పూలమాలవేసి స్వాగతం యిచ్చారు. ఉదయం 10 గంటలకు పై కిళ్ళతో ఊరేగింపు జరిపారు. శ్రీ ఎస్. అహమ్మద్ యూత్ కార్యకర్తలు కోడిగుడ్లు యిచ్చారు.

కళ్యాణి రిజర్వాయర్ పని ప్రారంభించాలి

చిత్తూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ డిమాండ్

తిరుపతి, సెప్టెంబరు 19

కళ్యాణి రిజర్వాయరు పని వెంటనే ప్రారంభించాలని చిత్తూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ మహాసభ ఒక తీర్మానంలో కోరింది.

చిత్తూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ 8వ మహాసభ తేదీ సెప్ 1, 2 తేదీలలో జరిగింది.

(ఈమహాసభ వార్త ఇదివరకే ఇచ్చాం. తీర్మానాలు మాత్రం యిస్తున్నాం.)

రేణిగుంట సమీపంలో జిల్లాలోని తూర్పు తాలూకాల రైతులకు సౌకర్యంగా సత్యవేడు ఫ్యాక్టరీ నెలకొల్పాలని, కర్యాజిరిజర్వాయర్ క్రింద గల అటవీ బంజరు భూముల నుండి విడగొట్టి పేదలకు పంచడం చేయాలని మహాసభ తీర్మానించింది.

గత అదు నెలలుగా మూతపడివున్న టి. సి. మిలును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, పరిశ్రమలైన వేలాది కార్మికులను ఉపాధి కల్పించాలని, తిరుపతిపద్ద విగుం ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలనీ, యూనివర్సిటీలో, దేవస్థానంలో, డి. 250 లోపు జీతంగల ఉద్యోగాలు స్థానికులకు కేటాయించాలనీ, గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలో సింగిల్ రైల్వేలో చేర్చాలనీ, శ్రీ పట్నాయక్ ఉరిశిక్ష రద్దు చేయాలనీ, యింకా పలు తీర్మానాలు చేశారు.

తెఖలు

ఎగ్రానమిస్టుఅవినీతిపై విచారణలో జాప్యం

మహాకయా!

అమరావతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ అధ్వర్యాన నడుపబడుతున్న వ్యవసాయ పరిశోధన కేంద్రం అధికారియైన ఎగ్రానమిస్టు శ్రీ జి. రామారావు చేస్తున్న అవినీతి వ్యవహారంపైన, ప్రభుత్వ ధనం దుర్వినియోగంగురించి సాక్ష్యాధారాలతోసహా జూన్ 15 వ తేదీన ముఖ్యమంత్రికి, కేంద్ర వ్యవసాయ శాఖవారికి, వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖకు, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారికి మెమొరాండంద్వారా తెలియచేసి, విచారణ జరిపించాల్సిందిగా కోరాము. కానీ యింతవరకు ఎలాంటి చర్యా జరిగియుండలేదు.

ఈనాడు కావలసినది ప్రతిపక్ష పత్రికలు ఈ ఎగ్రానమిస్టు అక్రమాలమీద దృష్టి సారించేందుకు తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
సం. ప్రభాకరరావు
గ్రామయువజనసంఘ అధ్యక్షుడు,
అమరావతి.

ఎయిడెడ్ టీచర్ల ఎడల చిన్న చూపు

మహాకయా!

ఎయిడెడ్ పాఠశాలల విషయంలో ప్రతి జీవో అనేక చిక్కులను కల్పిస్తున్నది. ప్రస్తుతం అమలు లోనికి వచ్చిన ఇంటి అద్దె అలవెన్సు జీవో సరిదాయకరాదు. మునిసిపాలిటీ ఉపాధ్యాయులు మొదలగు వారికి వర్తిస్తుంది అని ఉదహరించారు. ఇందులో ఎయిడెడ్ అని మాట చేర్చలేదు. దానితో యీ జీవో అమలు జరిపే విషయంలో నందే హాలకు తావేర్పరిచింది.

ఎయిడెడ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందికి ఇది వర్తింపచేయడం జరిగింది. ఎక్కడో ఒక విధాగంలో యిలా చిక్కులు ఏర్పడుతూ పరిపాలనా యంత్రం పెంచనే యున్నా ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందికి మాత్రం ఇంటిఅద్దె అలవెన్సుపొందే అవకాశాన్ని కలిగించాలని కోరుతున్నాను.

సమ్మెకాలపు జీతాలుచెల్లించే చేయకుండా రాయితీ జీవోలో కూడా ఎయిడెడ్ టీచర్ల విషయం స్పష్టంగా పేర్కొనవలసి వుంది

ఇట్లు,
యస్. సత్యనారాయణ,
కార్యదర్శి, సిబ్బంది
పశ్చిమగోదావరిజిల్లా టీచర్స్‌గిల్డు.

సభలు- సమావేశాలు

గురజాడ అప్పారావు వర్ధంతి సభ రేపు నెల 21 వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు గుడివాడ యస్. వి. యస్. మున్సిపల్ హైస్కూలులో జరుగుతుంది.

ఖమ్మంజిల్లాలోసంచార తనిఖీదళం ఏర్పాటు

చౌక డిపోలలో నియ్యం పంపిణీక్రమబద్ధంచేసేందుకై

ఖమ్మం, సెప్టెంబరు 19

ఖమ్మంజిల్లాలో ప్రభుత్వంతరఫున నడుపబడుతున్న చౌక డిపోలు సక్రమంగా నడుస్తున్నదీ, లేనిదీ తనిఖీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఒక సంచార దళాన్ని ఏర్పాటు చేశారు. ఈ దళంలో ల్యాండ్ రికార్డు అసిస్టెంటు శ్రీ సి. దుర్గారెడ్డి, కొంతమంది సివిల్ రిజిస్ట్రారు శ్రీ జె. గోపాలరావు, కలెక్టర్ ఆఫీసు యు. డి. సి. శ్రీ యస్. తిరుపతయ్యలను నియమించి, వారు ప్రతి రోజు 20,30 చౌక దుకాణాలను తనిఖీ చేయాలని, ప్రతి శనివారం వారు చేసిన పనికి తత్సంబంధ రిపోర్టు చేయాలని ఉత్తర్వులు చేశారు. వీరు అయా కేంద్రాల నుంచి చౌక నియ్యం క్రమంగా గ్రామాలకు చేరుతున్నదీ, లేనిదీ కూడా తనిఖీ చేస్తారు. (పి. పి.)

టెలిగ్రాఫ్ ఎంప్లాయీస్ యూనియన్ ఖమ్మంజిల్లాబాంచి వార్షిక సభ

సికింద్రాబాద్ డివిజన్ టెలిగ్రాఫ్ లైన్స్ స్టాఫ్ ఎంప్లాయీస్ యూనియన్ ఖమ్మంజిల్లా బాంచి వార్షిక మహాసభ యీ నెల 19 వ తేదీన ఇత్తడి జరిగింది. సభకు శ్రీ కె. సత్యం అధ్యక్షతవహించారు.

1971-72 సంవత్సరానికి యూనియన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీ కాజమూరి నర్సింహారావు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు వి. సోమనాథ్, కె. సత్యం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ టి. రమణయ్య, సహాయ కార్యదర్శులుగా శ్రీ ఎం. రాజశేఖర్, శ్రీ ఎం. కృష్ణమూర్తి, కోశాధ్యక్షులుగా శ్రీ యస్. కె. అమీరొద్దీన్, శ్రీ రాపురిలింగం అడిటర్లుగా శ్రీ డి. ఆదయ్య, కార్యవర్గ సభ్యులుగా పురోక్తగారిని ఎన్నుకున్నారు. (పి. పి.)

పూజారి ఇంటిపై పెత్తందార్ల దాడి

ఖమ్మం జాలూరా జీళ్ళచెరువులో ఘటన

ఖమ్మం, సెప్టెంబరు 17

ఖమ్మం జాలూరా జీళ్ళచెరువు గ్రామంలో పెంకటేశ్వరస్వామి దేవస్థానం పూజారి శ్రీయుతులు మధుసూదన కృష్ణమాచార్యులు, రామానుజాచార్యుల ఇంట్లోకి నిన్న నెల 18 వ తేదీ రాత్రి 30-40 మంది పెత్తందార్ల గూండాలు దాడిచేసి, తలుపులు విగులగొట్టి ఇంటిలో జొరబడి విగ్రహాలను కొట్టారు. రామానుజాచార్యులు తలపైన బరిసెతో పొడిచారు. ఇంటిలోవున్న స్త్రీలనుకూడా కొట్టి పారిపోయారు. ఇంటిలోవున్న నగలు, డబ్బు తీసుకొని వెళ్ళారు. ఈ విషయం తెల్లవారాక పోలీసులకు తెలియచేశారు. పోలీసు సిబ్బంది వచ్చి దర్యాప్తు చేస్తున్నారు. అల్లరిమూకలను అరెస్టుచేశారు. డి. యస్. పి. కొత్తగూడెం నుండి వచ్చి దర్యాప్తు చేస్తున్నారు.

వత్సలైట్ల పేరుతో

కమ్యూనిస్టులను అరెస్టు చేయించేందుకు కుట్ర

శ్రీకాకుళంజిల్లా రామారాయపురం భూస్వామిచే

శ్రీకాకుళం, సెప్టెంబరు 19

శ్రీకాకుళంజిల్లా, పాలకొండ తాలూకా, రామారాయపురం వ్యవసాయ కార్మికులు సాగుచేసుకునే బంజరు భూమిని సల్లాన ఆదినారాయణ అనే భూస్వామి కాజేసేందుకు, స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తలపైన, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శిపైన ఇక్సలైట్లు అని పేరుపెట్టి కేసులలో యిరికించేందుకు కుట్రలు పన్నుతున్నారు.

రామారాయపురం వ్యవసాయ కార్మికులు రెండునెలల క్రితం ఆక్రమించి ఉత్పాదనచేసిన బంజరు భూమిని, ఆ ప్రక్కనేవున్న ఇదే భూస్వామి సల్లాన ఆదినారాయణ ఆక్రమించేందుకు సన్నాహంలో వున్నారు. వ్యవసాయ కార్మికులు ఆక్రమించినదంతా భూమికి ప్రక్కనే యీ భూస్వామికి సుమారు 200 ఎకరాల భూమివుంది. అందులో యిదికూడా తానే ఆక్రమించాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

వ్యవసాయ కార్మికులపైన తర్వ తీసుకోవలసి రాకూడా తాలూకాలోనూ, పోలీసుసేవన్ చుట్టూ తిరిగాడు. ప్రయోజనం లేకపోవడంతో, శ్రీకాకుళం వార్తలెంటు పత్రికలపై ఒత్తిడితెచ్చి, స్థానిక కమ్యూనిస్టు పార్టీ నాయకులను, తాలూకాపార్టీ కార్యదర్శిని సల్లైట్లు అనే పేరుపెట్టి అరెస్టు చేయించాలని నానాయాతనలు పడుతున్నాడు. అందుకుగాను ఆదినారాయణ ఆ ప్రాంత అనుచరులనుసహా మకాం పెట్టాడు.

స్థానిక పోలీసు అధికారులను పోలీసు పర్యవేక్షణ చేస్తున్నారు.

ఇప్పుడు సూర్యనారాయణ వెంకటేశ్వర స్వామిని నెలకొల్పి, దాదిద్యనాదబట్టి అదా యాన్ని రాబోయాలని పెత్తందార్లు భావించి, మొదటి సంవత్సరంలోనే కొట్టాడ అరవిందరావు గొడ్డలిపాటి వెంకయ్యపంతులు అనే అతనిని హత్య చేయడం జరిగింది. కొంతకాలానికి ప్రభుత్వం దేవస్థానానికి మేనేజరును ఏర్పాటు చేసింది. స్వార్థపరులైన పెత్తందార్లు మేనేజరును కూడా కొట్టగా కొట్టగా తట్టుకోలేక పారిపోయాడు. ఇప్పుడు ఈ దేవస్థానం ద్వారా ప్రతిమాసం వేల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ, యాత్రికులకు సౌకర్యంగాని, దేవస్థానం అభివృద్ధిగాని జరుగకుండానే పెత్తందార్లు దిగమింగుతూ, తమ కొత్తనాలకోసం అనేక మంది అమాయకులను బాధిస్తున్నారు. (పి. పి.)

రాజమండ్రి ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్య వైఖరి

రాజమండ్రి, సెప్టెంబరు 19

రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో కొందరు డాక్టర్లు రోగులపట్ల వహించే నిర్లక్ష్య వైఖరి రోజురోజుకు మితిమీరిపోతున్నది. వీరి వైఖరి ప్రజలకు కంటక ప్రాయంగా వుంది.

ఇటీవల రోడ్డు చిత్రహింసలు పెట్టిన ఫ్రీ రోడ్డే ప్రమాదంగా అనుమతికి తీసుకువెళ్ళడం, ఆసుపత్రిలోవున్న డాక్టరు హింసకు గురైన శ్రీ మురళీనాథన్‌ను పూర్తి చికిత్సచేసి, అనుమతిలో చెప్పకుండా తెలిపి వచ్చ

ధాన్యం ధరల తగ్గింపుకై మూడు దశల పోరాటం

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభపిలుపు

తేలప్రోలు, సెప్టెంబరు 18

ఆహారధాన్యాల ధరలు తగ్గించాలని, కరువు పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ మూడు దశల ప్రత్యక్ష కార్యాచరణను ఈ నెల 16, 17, 18 తేదీలలో ఇక్కడ జరిగిన కృష్ణాజిల్లా కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ పిలుపునిచ్చింది.

ఈ డిమాండ్ల సాధనకు సెప్టెంబరు అంతిలో ప్రభుత్వ ఆఫీసుల ముందు, ప్రభుత్వ గిడ్డంగుల ముందు, రైస్ మిల్లుల ముందు ధర్నా జరపాలని, రెండు, మూడవ దశల్లో ఘెరావోలు, హర్తాళ్ళు నిర్వహించాలని మహాసభ నిర్ణయించింది.

ఆకలి చావులు సంభవించక ముందే ప్రతి నంచాయతీలోనూ చౌక డిపోలు తెరవాలని మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

మహాసభ తీర్మానంలో ఇంకా యిలా పేర్కొంది:

సకాలంలో వర్షాలు పడకపోయినందువల్ల రాష్ట్రంలోను, జిల్లాలోనూ దుర్భిక్ష పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ కార్మికులకు పనులు దొరకటంలేదు. కమ్యూనిస్టుపార్టి ఇతర ప్రజా సంఘాలు ఈ విషయమై ప్రభుత్వాన్ని హెచ్చరించి నప్పటికి, ప్రభుత్వం కన్నిటి తుమునుస్నట్లుగా వ్యవహరించి రెండు, మూడు చౌక డిపోలు తెరచి తన దాయిత్వ తిరిగినట్లు వ్యవహరిస్తున్నది.

ఆకలిబాధలకు ఓర్వలేని ప్రజలు తిండి గింజలు స్వాధీనపరచుకునే వరకు తలపడు తున్నారు. పేదప్రజలు పడుతున్న బాధలు గుర్తించలేక ప్రభుత్వం తీవ్ర పోలీసు నిర్బంధ విధానంద్వారా ప్రజలను అణచగల నని భావిస్తోంది.

మిల్లర్లవద్ద కాంగ్రెస్‌పార్టి లక్షల రూపాయల విరాళాలు సేకరించి ఇటు రాష్ట్రానికు విరక్షణా రహితంగా దిగుమతి చేసిన దాన్ని అనుసరించడమేకాక, ధాన్యం ధరలు విపరీతంగా పెంచి అధిక లాభాలను సంపాయించుకునేందుకు అవకాశం కల్పించింది. కృత్రిమకొరతను సృష్టించడంలో మిల్లర్లతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కిమింద రానిదని మహాసభ హెచ్చరించింది.

జిల్లాలోని మెట్టప్రాంతాలలో నాగార్జున సాగర్ కాలువలనిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి, మెట్టభూములకు నీరు అందించుటకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఈనెల 16 వ తేదీ సాయంత్రం 5 గంటలకు అత్యంత పుత్సాహపూరిత వాతావరణంలో మహాసభ ఇక్కడ ప్రారంభమైంది.

మహాసభకు ముందు తేలప్రోలు, ఏలూరు రోడ్డు సెంటరులో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వేమూరిబలరామ్, శ్రీకృష్ణ పరమాత్మ ఎర్రజండాను ఎగురవేశారు. మహాసభ ప్రాంగణంలో జిల్లా పార్టీ నాయకులు శ్రీ సుంకర వీరభద్రరావు అరుణపతాకాన్ని ఎగురవేశారు.

శ్రీయుతులు అట్లూరి శేషాచారయ్య, వెల్లంకి సుబ్బారావు, ఉప్పులేటి ప్రభాకరావు, పామర్తి సుబ్బారావు, నామినేని సుబ్బారావు అధ్యక్షవర్గంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు దాసరి, అంజనేయశాస్త్రి, మాలెంపాటి బాలకృష్ణారావు, పైనేని లక్షణస్వామి, తలపాని జగన్నాథరావు, సారథ్య సంఘంగా ఎన్నికైనారు.

శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు, దోనెపూడి దిక్షు, జగన్నాథపురి అర్జునల సంఘానికి ఎన్నుకోబడ్డారు.

అహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ భీమవరపు రాజారావు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

మహాసభ ప్రారంభంలో కృష్ణాజిల్లా పూర్వ సత్యనారాయణరెడ్డి, మద్దుల వ్యక్తికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానాలను అమోదించారు.

టి. పి. ఎస్. నిర్ణయంపై వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబరు 18

కాంగ్రెస్‌లో విలీనం కావడానికి తెలంగాణా ప్రజాసమితి తీసుకున్న నిర్ణయాన్ని లోక్‌సభ మాజీ సభ్యుడు శ్రీ అక్బర్ అలీ ఖాన్ తీవ్రంగా విమర్శించారు.

ఆ నిర్ణయం "ప్రజలకు ద్రోహంచేసిందని" ఆరోపించారు. ముల్లాపూర్ సభ మాజీ అధ్యక్షులు శ్రీ మహదేవ్‌సింగ్ వ్యాఖ్యానించారు.

ప్రజాసమితి నిర్ణయంపై పోటీసమితినాయకునివ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబరు 18

కాంగ్రెస్‌లో విలీనం కావడానికి తెలంగాణా ప్రజా సమితి తీసుకున్న నిర్ణయాన్ని విమర్శిస్తూ పోటీ సమితి నాయకుడు శ్రీసత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటన విడుదల చేశారు.

ఆ నిర్ణయం "తెలంగాణా ప్రజల లక్ష్యానికి ద్రోహం చేసిందని" ఆయన వ్యాఖ్యానించారు.

ప్రత్యేక తెలంగాణా అనే ఎత్తుగడ నినాదాన్ని కార్యక్రమం ప్రాతిపదికపై గల ఎన్నికల్లో పోటీచేసి గల్పిన లోక్‌సభ సభ్యులు రాజీనామా అయినా చేయాలి లేకపోతే ఆ కార్యక్రమానికి కట్టుబడియైనా వుండాలి అని ఆయన అన్నారు.

సిటీబస్సు కార్మికులపై హైదరాబాదులో తరచు దౌర్జన్యాలు

హైదరాబాదు, సెప్టెంబరు 19

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ పరిణ గౌ కార్యదర్శి శ్రీ ఎ. రాములు యీ క్రింది వివరాలు ప్రకటిస్తున్నారు.

"హుస్సేనీ డిపో డ్రైవర్ శ్రీ యాదగిరిపై ఒక ప్రయాణీకుడు దౌర్జన్యం చేశాడు. ప్రయాణీకుడు ముందు వైపు నుండి బస్సులోకి ఎక్కబోయాడు. డ్రైవర్ వారించాడు, దానితో ప్రయాణీకుడు దాడికి తలపడ్డాడు. ఈ సంఘటన గౌలిగూడా సర్కిల్ సమీపంలో 40 నెంబరు రూటులో డ్రైవరు బస్సు నడుపుతుండగా జరిగింది.

ఈ సంఘటనను పోలీసుల దృష్టికితీసుకు రావటం జరిగింది కండక్టరుయింటు ఇవ్వడం జరిగింది. నేరస్తుడిని దొరకలేదు.

బస్సు ఛార్జీ పోనను త్రీలకు తేడా యింపకుండా, ఓవర్‌లోడ్‌లను నివారించడానికి ట్రిప్పుల సంఖ్య పెంచవలసిందిగా కోరుతున్నాను. ఓవర్‌లోడ్‌వల్ల బస్సు కార్మికులపై దౌర్జన్యాలు జరగడానికి అవకాశం కలుగుతున్న దృష్ట్యా యిది అత్యంత అవసరం.

తరచు జరుగుతున్న యీ దౌర్జన్యాల నుండి కార్మికులకు రక్షణ నివ్వడానికిగాను సరైన చర్యలు తీసుకోవాలి

బంగాదేశ్ సమస్యపై భారత్‌కు చెడ్డ జగన్‌తో డ్యాటం

వాషింగ్టన్, సెప్టెంబరు 19

పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం చేసిన ద్రోహం భారతదేశంలోని తూర్పు బెంగాల్ శరణార్థుల సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడానికి వీలు లేకుండా చేసింది అని గుయానా ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ చెడ్డీ జగన్ అన్నారు.

భారత్, సోవియట్ యూనియన్ ఉత్తర వియత్నాం, తూర్పుజర్మనీ, బెర్లిన్, బిటన్, కరేబియన్ ప్రాంతాలలోని నాలుగు దేశాలను పర్యటించిన అనంతరం ఆయన నిన్న వచ్చారు.

శరణార్థులకు భారతదేశం విశేషమయిన సేవచేస్తున్నదని ప్రశంసించారు. "తూర్పు పాకిస్తాన్‌కు రాజకీయ పరిష్కారాన్ని వెంటనే కనుగొనకపోతే శరణార్థుల సంఖ్య 150 లక్షలకు చేరుకొనగలదన్నారు.

తూర్పు పాకిస్తాన్ సైనిక దళాలలో దాదాపు 3 లక్షల మంది హత్య చేయబడ్డారన్నారు.

గయానా ప్రభుత్వం భారత దేశానికి సహాయపడాలన్నారు. పాకిస్తాన్‌లోని పరిస్థితిని పాకిస్తాన్, భారత్ పూర్తిగా చిత్రీకరించాలని పాక్ చేస్తున్న ప్రయత్నాలకు మోసపోగూడదన్నారు.

భారత్-సోవియట్ మైత్రి ఒప్పందం పాకిస్తాన్‌లోని దుందుడుకు వాదులను నిరోధిస్తున్నదన్నారు.

యుగోస్లావియా కొత్త రాయబారి

బెల్గ్రేడ్, సెప్టెంబరు 18

డాక్టర్ రాడివోజ్ ఉవలిక్‌ను భారత్‌లో యుగోస్లావియా రాయబారిగా నియమించడం జరిగిందని నిన్న ఇక్కడ అధికార ప్రకటన తెలిసింది.

ఒరిస్సా గవర్నర్‌కు శెలవు మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

ఒరిస్సా గవర్నర్ డాక్టర్ యస్. యన్. అన్సారికి అనారోగ్యకారణాలపై, సెప్టెంబరు 20 నుండి 6 నెలలపాటు శెలవు మంజూరు చేశారు.

ఆయన లేనికాలంలో గవర్నర్ ఏదీ దాయిత్వాలను నిర్వహించే నిమిత్తం పార్లమెంటు సభ్యులు శ్రీ జోగేంద్ర సింగ్‌ను నియమించినట్లు రాష్ట్రపతి భవన్ నుండి వెలువడిన ప్రకటన పేర్కొన్నది.

గామీణ సాంకేతిక విధానాలకు ప్రాధాన్యత

ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

గ్రామీణ ప్రాంతాలలోని విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధికల్పించే నిమిత్తం వివిధ రకాల గ్రామీణ సాంకేతిక విధానాలను రూపొందించవలసిన అవసరాన్ని గురించి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నొక్కి వక్కాణించారు.

కేంద్ర సమాచారశాఖ అధికారి డాక్టర్ వి. భట్టాచార్య వ్రాసిన "భారత్ గ్రామాల సమస్య" అన్న గ్రంథానికి వ్రాసిన ఉపోద్ఘాతంలో ప్రధాని పై విధంగా తెలియజేశారు.

ఆత్మవిశ్వాసంలేనిదే నిజమైన సంగతిలేనని తెలిపారు.

కొత్త విధానాలను రూపొందించడం పాత విధానాలను అనుసరించడంకంటే కష్టమే అవుతుంది. అయినప్పటికీ కొత్త విధానాలనే రూపొందించటానికి కృషి జరగాలి మన పరిస్థితులకు అనువగు రీతిలో పరిష్కారమార్గాలను రూపొందించుకోవాలని అని ప్రధాని తెలియజేశారు.

ఎర్నాకుళంలో సార్వత్రిక సమ్మెకు పిలుపు

అక్టోబరు 20 న

కొచ్చిన్, సెప్టెంబరు 19

మూతపడిన పారిశ్రామిక సంస్థలను ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలని డిమాండ్ చేస్తూ అక్టోబరు 20 వ తేదీన ఎర్నాకుళం జిల్లాలో ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపివ్వాలని రాష్ట్ర, కేంద్ర ట్రేడ్ యూనియన్ల ప్రతినిధుల మహాసభ నిర్ణయించింది.

ఎ. ఐ. టి. యు. సి., ఐ. యన్. టి. యు. సి., హెచ్. యం. యస్; యు. టి. యు. సి., సి. ఐ. టి. యు; యస్. టి. యు. సి అనే చెందిన 200 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయ్యారు.

ఆర్థికంగా గిట్టుబాటు కావడంలేదని ప్రాతిపదికపై తమ పారిశ్రామిక సంస్థలను మూసివేస్తూ యజమానులు అవలంబిస్తున్న వైఖరివల్ల ఈ మహాసభ ఒక తీర్మానంలో ఆందోళనను వ్యక్తం చేసింది.

శ్రీ యస్. సి. యన్. మీనన్ కన్వీనరుగా 25 మంది సభ్యులతో కార్యాచరణ సమితిని మహాసభ నియమించింది.

పాక్ రైలు ధ్వంసం

గెరిలా దాడులలో

ముజిబ్‌నగర్, సెప్టెంబరు 18

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యయోధులు అఖౌరాకు దగ్గరలోవున్న ముబందిపూర్ వద్ద రైలుపైదాడిచేసి దానిని విచ్ఛిన్నం చేశారని ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఈ దాడితో రైలులోప్రయాణంచేస్తున్న పాకిస్తాన్ సైనికాధికారి, ఇంజన్ డ్రైవర్, 12 మంది రజాకార్లు మరణించారు.

రంగపూర్ రంగంలోని దాని సంకేత్, భృంగమారి, ప్రాంతాలలో సెప్టెంబరు 13, 14 తేదీలలో దాడిచేసి అనేకమంది సైనికులను హతం చేశారు.

ఎన్నతిపూర్ - సతహార్ ప్రాంతాల మధ్య పెరికమ్యూనికేషన్లు హడ గెరిల్లా దళాలు విచ్ఛిన్నం చేశాయి. సిల్హెట్ రంగంలో అనేక చోట్ల గెరిల్లాలు దాడి చేశారు.

చిట్టగాంగ్ రంగంలో సైనిక బోటుపై గెరిల్లాలు సెప్టెంబర్ 11న దాడిచేశారు. దాడితో బోటు పూర్తిగా పాడయిపోయింది. బోటు డ్రైవర్‌ను గెరిల్లాలు ఎత్తుకుని పోయారు. హలదిగమాట్ వద్ద పాకిస్తాన్ సైనికులపై స్వాతంత్ర్యయోధులు దాడిచేశారు.

బంగాదేశ్ ప్రభుత్వంనిరాకరణ

ఆయుధాలకై ఇజ్రాయిల్ ప్రభుత్వం చర్చకు తమ ప్రతినిధిని పంపినట్లు వచ్చిన వార్తను బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఢిల్లీలో నిరాకరించారు.

ఇజ్రాయిల్‌కు ఎటువంటి ప్రతినిధిని పంపలేదని పత్రికల వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పేర్కొన్నారు.

యాహ్యా ఖాన్‌తో నూరుల్ అమీన్ చర్చలు

భవిష్యత్‌లో ఎర్పడే రాష్ట్రాంగంలో తూర్పుబెంగాల్‌కు ఎక్కువ స్వయం ప్రతిపత్తి నిచ్చే అంశం వుంటుందని పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ తనకు హామీ యిచ్చారని పాకిస్తాన్ డెమోక్రాటిక్ పార్టి నాయకుడు నూరుల్ అమీన్ యీ రోజు చెప్పారని పాక్ రేడియో ప్రకటించింది,

కరాచీలో యాహ్యాఖాన్‌ను కలుసుకొని అమీన్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజలచే ఎన్నికయిన ప్రతినిధులకు అధికారం యివ్వాలని అధ్యక్షునికి సూచించానని అన్నారు.

రేవుకార్మికుల ప్రదర్శన

విశాఖపట్టణంలో

విశాఖపట్టణం, సెప్టెంబరు 19

పౌరసరఫరాలను విస్తృతం సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఎ. ఐ. టి. యు. సి.కి అనుబంధంగా వుండే రేవు కార్మికుల యూనియన్ ఈ నెల 17 వ తేదీన పోర్ట్ చైర్మన్ ఆఫీసు ఎదుట ప్రదర్శన నిర్వహించింది.

పరిస్థితివిగూర్చి చైర్మన్‌కు తెలియచెప్పులాగని ఇన్చార్జి ఆఫీసర్లు అన్నారు. ఆఫీసులో చైర్మన్ లేరు.

ప్రారంభోత్సవ సభకు రు. 4 వేలు ఖర్చా?

అధికారుల మెప్పుకై పేదరైతులకుముప్పు

వరంగల్, సెప్టెంబరు 17

వరంగల్ పాలకేంద్రం భవనాలు, శీతల యంత్రాలానికి ఈ నెల 10 న జరిగిన ప్రారంభోత్సవ సభకు విందు ఏర్పాట్లలో సహా రు. 4 వేలు దాకా ఖర్చయినట్లు తెలుస్తున్నది.

ఈ ఖర్చును రాబట్టడానికి పాల సరఫరా చేసే రైతుల నుండి ఒక రోజు పాలు ఉచితంగా యివ్వమని అధికారులు రైతులను వత్తిడి చేశారన్న విమర్శలు ప్రతిపక్ష విలేకరులు రాష్ట్ర పాల కమిషనర్ డా॥ సూర్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా, రైతులు ఆ రోజు (తేది నెల 10 న) సరఫరా చేసిన పాలకు డబ్బు తప్పకుండా చెల్లించబడుతుందని అయన సమాధానమిచ్చారు.

వరంగల్ కేంద్రానికి ప్రతిరోజు సప్లయి జరిగే పాలు మొత్తం 3 వేల లీటర్లు.

అధికారులు మంత్రులు, ఉన్నతాధికారులు మెప్పుకొనడం కొరకు ఎత్తున విందులు వినోదాలు ఏర్పాటు చేయడం, అందులోనూ అనావృష్టితో కడుపుమండిన ప్రజలు బాధపడుతున్న యీ పరిస్థితుల్లో ఒక్కసారిగా ప్రారంభోత్సవసభకు 4 వేలదుబారా జరగటం భాగా కోపకారణమని సభకు హాజరైనవారు భావించారు.

మంత్రులు తమ పర్యటన సందర్భాలలో విందులు వినోదాలు లగించుకోవాలని పోటీపడు చేసేందుకు కృషిచేయాలని, ఈ మధ్యనే శాసనసభలో సభ్యులు హెచ్చరించిన విషయం విదితమే.

అయితే అధికారులకు అలవాటు ఎక్కడ ఈ ప్రజా సేవకులు, అధికారులు, అంత త్వరలో యిలాంటి అలవాట్లు మానుకోవాలని పై ఘటన రుజువు చేస్తున్నది.

ముఖ్యమంత్రి ఎన్నికపై ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి ఎన్నికపై ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి చర్చలు కాని ఎల్లూరి కాని సీనియర్ సహచరులతో సంప్రతింపులు జరుపుతారు.

ముఖ్యమంత్రిని నిర్ణయం చేసేముందు అధిష్ఠానవర్గం ప్రతినిధి బహుశా హైద్రాబాదు వెళ్ళవచ్చును.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి సంజీవయ్య ప్రకటనమేరకు. కాంగ్రెసులకు ఎక్కువ ఆమోదయోగ్యమైన వ్యక్తి అని పేర్కొంటున్నారు. అయితే తాత్కాలికమైన ఎన్నికలకు అంగీకరించేందుకు శ్రీ సంజీవయ్య యిష్టంగా లేనట్లు కనపడుతున్నదని పి. టి. ఐ, విలేకరి తెలియజేస్తున్నారు.

విద్యాశాఖ మంత్రి పి. వి. నరసింహారావు పేరు కూడా వినపడుతున్నది.

వాసుదేవరావు ప్రకటన

రాష్ట్ర సదూదారశాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు నేడు హైద్రాబాద్‌లో ప్రకటన చేస్తూ తెలంగాణా వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నుకునే ప్రయత్నానికి ఎటువంటి విఘాతం కలిగించినా అది రాష్ట్రవిచ్ఛిన్నానికి దారి తీస్తుందని పేర్కొన్నారు.

కాంగ్రెసులో చేరాలన్న ప్రజా సమితి నిర్ణయం పట్ల హర్షం ప్రకటించారు.

దీనితో రాష్ట్ర సమగ్రతకు ప్రమాదం తెచ్చిన నిజాం పరిష్కారం ముగిసిందన్నారు.

సిల్హెట్ జిల్లాలో సామూహిక హత్యల వివరాలు

లండన్, సెప్టెంబరు 17

సిల్హెట్‌జిల్లాలో ఒక గ్రామంలో రెండు వారాల క్రితం పాక్ సైనికపిశాచ గణాలు ఏకదంగా 2 వేల మంది యువకుల్ని పొట్టనబెట్టుకున్నాయి అని వివరాలు తెలియవచ్చాయి.

5 వేల మంది జనాభావున్న ఆ చిన్న గ్రామంలో ఇద్దరుకు గెరిల్లాలు పాక్ సైనికుల్ని చావుదెబ్బతీశారు.

ఆ రక్షణే అగస్టు 31 న పాకిస్తాన్ సైనికులు మొత్తం ఒక కంపెనీ బలంతో అగ్రామంలో ప్రవేశించారు. ఆ గ్రామంలోని ముఖ్యులందర్ని ఒక పాఠశాలలో సమావేశం కావలసిందిగా విజ్ఞప్తిచేశారు. కొంతసేపటి ఎర్పాటు చేసిన తరువాత గ్రామస్థుల్ని ముఖ్యులుని అందర్ని ఒక చోట చేర్చారు. వృద్ధుల్ని అక్కడే కూచోమని చెప్పి పట్టినవారిలో యువకులు శక్తి వున్నవారందరిని వేరే మరో చోటికి తీసుకువెళ్ళారు. వివరాలు ప్రశ్నించి తెలుసుకుంటామని చెప్పి వారందర్ని అలా తీసుకుపోయారు.

అలా వెళ్ళినవారిలో ఒక్కరుకూడా తిరిగిరాలేదు. ఈయువకులలో ముస్లింలు కూడా పెద్దసంఖ్యలో ఉన్నారు.

ఎడ్మండ్ హిలరీ నిరశనం

శరణార్థులపట్ల యూరప్ దేశాల వైఖరికి నిరసనగా

జెనీవా, సెప్టెంబరు 17

బంగ్లాదేశ్ శరణార్థులకు సహాయం చేయటంలో యూరప్ దేశాల ఉదాసీన వైఖరికి నిరసనగా అంతర్జాతీయ బాలల నిధి సంస్థ వ్యవస్థాపకులు ఎడ్మండ్ హిలరీ నేడు నిరాహారదీక్షను ప్రారంభించారు.

శరణార్థుల నిమిత్తం శిబిరాలను ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదనను స్విస్ ప్రభుత్వం, యితర యూరప్ దేశాలు తిరస్కరించటంవల్ల ఆయన తన ఆసంతృప్తిని వెల్లడించారు. ఈ దిశగా తగిన చర్యలు తీసుకోనిదే తాను నిరాహారదీక్షను విరమించబోనని ఆయన తెలియజేశారు.

శరణార్థుల భారాన్ని భారతదేశం ఒక్కటే భరించలేదని ఆయన అన్నారు.

శరణార్థుల బాధ్యతను యూరప్ దేశాలు స్వీకరించినట్లయితే వేలాదిమంది ప్రాణాలను కాపాడవచ్చునని ఆయన తెలిపారు.

బిటన్‌లో వార్తా పత్రికల మూసివేత

లండన్, సెప్టెంబరు 19

బ్రిటన్‌లో నేడు ఒక్క దినపత్రిక గూడ వెలువడలేదు.

పత్రికలను మూసివేయవలసినదని యజమానులు తీసుకున్న నిర్ణయం పలితంగా అదివారం పత్రికలు బ్రిటన్ ప్రజలకు నేడు లభించవు.

స్కాట్లండ్, ఉత్తరఐర్లండ్‌లకుమాత్రం మొదటి ఎడిషన్ వచ్చింది.

వేతనాలు పెంచాలని పత్రిక కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అయితే యజమానులు మాత్రం మొండిగా తిరస్కరిస్తున్నారు.

వేతనాల వివాదం "సంతృప్తికరంగా" పరిష్కారమయ్యే వర్గంలో పత్రికలను తెరిచే లేదని యజమానులు బెదిరించారు.



51-6100

టివియస్ రిక్షాడింగ్
మీ బైకులకు సరికొత్త కళ
సరికొత్త మనుగడ
ఇస్తుంది

టివియస్ రిక్షాలు బాగా అందంగా వుంటాయి—కాని రిక్షాడింగులో మేము తీసుకొనే శ్రద్ధ జాగ్రత్త దానిని అందగింపజేయటానికే కాదు, విశిష్టతమమైన పనితనముతో అదనపు మైలేజీనిచ్చి లాభదాయకంగా వుంటుంది.

మీరు మాకు ఇచ్చే ప్రతీ పైరూపాయకూ ప్రిడ్‌ను ధరులుచేసే ఇనుక రేణువులు ఇతర బాహ్య పదార్థాలు లేకుండా జాగ్రత్తగా రెండుసార్లు పరీక్ష చేయబడుతుంది. టివియస్ సంస్థలో మంచి అర్హతలను పొందిన సాంకేతిక నైపుణ్యులు అత్యాధునికమైన మెషినులమీద పనిచేస్తారు. ఇది మీకు తెలుసా? బాగా మన్నటానికి టివియస్ స్ప్రింగ్ బ్యాక్‌ను తమంతట తామే స్వంతంగా తయారుచేసుకుంటారు.

టివియస్ రిక్షాడ్డులు ఇతరవాటికంటే మీరు వెచ్చించే ప్రతీ ఒక్క రూపాయికి అధికంగా మైలేజీనిస్తాయి.

భారతదేశంలో పెద్ద రిక్షాడ్ వ్యాపారస్థులు.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

బెంగళూరు-బోయంబత్తూరు-మదురై-మధురాంతకం-పుదుచ్చేరి-సేలం-శ్రీరంగపట్టం-తిరువన్నామలై-వెల్లూరు...

టివియస్ మీకు టివియస్‌ను విశ్వసించగలరు

పశ్చిమాసియా సమస్య

ప్రతిష్టంభన కొనసాగింపు అత్యంత ప్రమాదకరం

ఐరాసప్రధానకార్యదర్శి ఉథాంట్ హెచ్చరిక

ఐ రా స, సెప్టెంబరు 19

పశ్చిమాసియా సమస్యపై ప్రతిష్టంభన కొనసాగడం వలన ఆ ప్రాంతంలో గతం కన్నా అత్యంత హింసాత్మకమైన, ప్రమాదకరమైన మరో కొత్త పోరాటానికి దారి తీస్తుందని ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడిక్కడ ఒక హెచ్చరిక చేశారు.

మంగళవారంనాడు జరుగనున్న ఐ.రా.స. జనరల్ అసెంబ్లీకి సమర్పించనున్న వార్షిక నివేదికలో పై విధంగా అన్నారు.

ఆ ప్రాంతంలో సర్వదా ప్రమాదం పొంచివున్నది. ఆ ప్రమాదం సమీపిస్తున్న కొద్దీ పరిణామాలు, పశ్చిమాసియాకు మాత్రమే పరిమితం కాదని ఆయన ప్రకటించారు.

తన ప్రత్యేక శాంతిదూతగున్నారీ జారింగ్ సాగించిన శాంతియత్నాలలో పురోగతి లేనందువలన పశ్చిమాసియాలో సైనికస్థావరాల నిర్మాణాన్నిఇట్టి ఉథాంట్ పై ఉపసంహరణం చేశాను.

శాంతియుత, ఆమోదయోగ్యమైన పరిష్కారం కొరకు చేసే ప్రయత్నాలను ఉధృతం చేయడంకన్న అలాంటి వినాశకర ఘటనను ఆపుచేయడానికి మరొక ప్రత్యామ్నాయం కన్పించడంలేదు. అలాంటి పరిష్కార సాధనకు యింకా అవకాశం ఉందని విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

జనరల్ అసెంబ్లీకి సమర్పించనున్న 119 పేజీల పత్రంలో అనేక సమస్యలను ఆయన ప్రస్తావించారు, చైనా ప్రాతినిధ్యం సమస్య, వియత్నాం. బంగ్లా ఆర్థిక సహాయం విషయాలను కూడా ఆయన తీసుకు వచ్చారు.

బంగ్లాలో చైనాకు స్థానం లభించే సమయం దగ్గర పడింది. బాగా ప్రచారాలతోనూ, నిబద్ధయోగ్యమైన చర్చలతోనూ ఎక్కువ కాలాన్ని వృధా చేయకూడదని ఆయన అన్నారు.

మన సంస్థ నిస్సందేహంగా అత్యంత సమర్థవంతంగా తయారు కావాలనేది తన దృఢమైన అభిప్రాయమని ఆయన చెప్పారు.

ప్రపంచంలోని పెద్ద దేశాలలో ఒక దేశానికి అంతర్జాతీయ సంస్థలో ప్రవేశించకుండా తలుపులు మూసివేయడం. పరస్పర విరుద్ధమైన సైద్ధాంతిక విధానాలను చెందిన వారికి, చీలిపోయిరనే కారణంగా కొన్ని దేశాలను ఐ. రా. స. లో సభ్యత్వం యివ్వకుండాఉండిరాదు. ఆ దేశాలు ఐ.రా.సలో పాల్గొన్నట్లయితే తమ అభిప్రాయ భేదాలను అధిగమించడానికి కలిసి పనిచేసేందుకు ఉమ్మడి ప్రాతిపదిక యేర్పడవచ్చునని ఆయన తెలిపారు.

తూర్పు, పశ్చిమ జర్మనీలు, ఉత్తర, దక్షిణ వియత్నాంలు, ఉత్తర, దక్షిణ కొరియాల ప్రవేశం సమస్యమీ ఆయా దేశాల చీలిక వలన ఉత్పన్నమైన సమస్యలతో జత పరచకూడదని ఉథాంట్ చెప్పారు.

మన సంస్థలో చైనా ప్రజా రిపబ్లిక్, రెండు వియత్నాంలు లేనందువలన సార్వభౌమత్వ ప్రాతినిధ్యాన్ని పూర్తిగా నిర్వహించడానికి అవకాశాలు తక్కువయ్యాయి, పారిస్ శాంతి చర్చలలో అత్యంత సహనాన్ని, పట్టు విడుపులధోరణిని అవలంబించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐరాస లోటు ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటున్నదని ఆయన అన్నారు.

డిశంబరు 31 వ తేదీన వదలినుంచి వైదొలగాలన్న తన అభిమతాన్ని ప్రస్తావిస్తూ 3 వ దఫాకూడా తాను కొనసాగేటట్లు తనను ఒప్పించాలని కొన్ని సభ్యదేశాలలో గట్టి అభిప్రాయం వుందని అన్నారు. వారి నాంచను అంగీకరించవలసి వుంటుంది. అయితే అది సాధ్యంకాదని చెప్పడానికి విచారిస్తున్నానని ఉథాంట్ అన్నారు.

ఆస్తిపన్ను హరించే ఉపదేశం ప్రభుత్వానికి లేదు — శ్రీ సంజీవయ్య

లూధియానా, సెప్టెంబరు 16

ప్రజల ఆస్తి పన్నును తొలగించాలని ప్రభుత్వం యోచించడమేలేదని, పైపెచ్చు ఆస్తిపన్నును రక్షించాలని, భూమిలేనివారికి భూమి ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య నేడిక్కడ అన్నాడు.

మూడురోజులపాటు జరిగే పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నాడు.

దేశంలో వేలఎకరాలు కలిగినవారు కొద్ది మందిమాత్రమే ఉన్నారని, కోట్లాదిమంది ప్రజలకు నెలబూమిహూడా లేదని ఆయన చెప్పాడు.

బంగ్లాదేశ్ సమస్యను అంతర్జాతీయ సమస్యగా పరిగణించాలని ఆ సమస్యా పరిష్కారానికి ప్రపంచ దేశాలన్నీ ముందుకు రావాలని శ్రీ సంజీవయ్య పేర్కొన్నాడు.

తత్పూర్వ భారత్ - సోవియట్ మైత్రీ ఒప్పందంవల్ల హర్షం వ్యక్తంచేస్తూ సోవియేత్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

అదాయం ఎన్ను, సంపద పన్నులే కాక మరికొన్ని అదనపు పన్నులను కూడా ధనవంతులు భరించవలసి వుంటుందని చెపుతూ, రాజ్యాంగంలోని సౌభ్రాతృత్వాన్ని మరికొన్ని సార్లు నడపించడం జరుగుతుందని ఆయన చెప్పాడు.

వధూవరులకు ఉపయోగపడు అపురూపమైన అరుణామాలలు దొరుకు చోటు

లేడీ డాక్టరు కావలెను

సుస్థిరమైన నర్సింగ్ హోంలో తగు జీతముపై పని చేయుటకు లేడీ డాక్టరు కావలెను.

వివరములకు :
డా॥మూర్తి కుమార్ ఉమామహేశ్వరరావు
కార్డియాక్ నర్సింగ్ హోం,
నరసరావుపేట, ఫోన్ నెం. 95.

వాయిదాల పద్ధతిని ట్రాన్సిస్టర్



నేషనల్ డెమ్ 3 బ్యాండ్ ఆల్ వేవ్ ట్రాన్సిస్టర్ ధర రు. 169/-, నెలవారీ రు. 10/- వాయిదా పద్ధతిని ప్రతి గ్రామానికి, పట్టణానికి పంపబడును.

ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి :
A. E. CORPORATION (v.a.)
Post Box No. 2117, DELHI-7

శాతవాహన కళాశాల
సత్యనారాయణపురం
విజయవాడ-3.

ఇంటర్మీడియట్ కోర్సుకు సైన్సు, ఆర్టు, అన్ని గ్రూపులలో ప్రవేశము లకు దరఖాస్తులు స్వీకరించబడును. ప్రవేశమును కోరు అభ్యర్థులు రు. 3/- M.O. పంపిగాని, కాలేజి ఆఫీసులో కొలించిగాని దరఖాస్తు ఫారము పొంద వచ్చును.

సైన్సు కోర్సులకు ఇంగ్లీషు మీడియంలోకూడ అనుమతి కోరడమైనది.

స్పెషల్ ఆఫీసర్ &
ప్రిన్సిపాల్

చాలామంది వివాహితులైన పురుషులు నిరోధము వెంకు వాడుతున్నారు?

ఇంకెందుకాలస్యం కోపరకు నిరోధిని కలుగకుండా చేసుకోవటం ఎంత సులభమో వారికి తెలుసుకోవడానికి నిరోధిని ఇది సౌకర్యం సుఖవైన, సురక్షితమైన యీ రబ్బరుతొడుగును సంతోషించుటకు వాడు అనుకూలము, డాక్టరు వద్దకో వెళ్లనవసరం లేదు కుటుంబ నియంత్రణగానూ తరలరాలుగా ప్రపంచ ప్రసిద్ధిచెందిన వద్దరి యిది మీకు ఆనందమయ్యే వైవాహిక జీవితాన్నిచూడా ప్రసాదిస్తుంది కుటుంబ నియంత్రణ గురించి ఆలోచించండి మరోసారి నిరోధ్ కావాలనుకోపరకు నిరోధ్ వాడండి ప్రత్యేక సహాయంద్వారా 15 దైనంగు 3 రోజుల ప్రత్యేక ఏదిక్కే అన్నిచోట దొరుకుతుంది

da/p 71/132

గుంటూరు తాలూకాలోని 103 గ్రామాలలో కరువు

సహాయ కార్యక్రమాలకై డిమాండ్

గుంటూరు, సెప్టెంబరు 17

గుంటూరు తాలూకాలోని 103 గ్రామాలలో 103 గ్రామాలు కరువుబారినపడ్డాయి. మొత్తం 6 లక్షలకు పైగా ప్రజలు కరువుకు గురయ్యారు. ఈ సంవత్సరం జూన్‌లో 128 మిల్లీ మీటర్లు, ఆగస్టులో 45 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే ఎడితట్లు రికార్డు తెలుపుతున్నది.

మొత్తం లక్ష 14 వేల ఎకరాల సాగు భూమిలో 40 వేల ఎకరాల భూమి సాగు చేయకుండా పాడుపెడవలసి వచ్చింది.

వర్షాభావంవల్ల తాలూకా వ్యాప్తంగా పేరుకుగా, మెట్టపరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నాయి. నువ్వు పైరు 4 వ వంతు మాత్రమే రైతుకు లభించింది.

80 గ్రామాలలో పశువుల మేత లేకుండా పోయింది. 43 గ్రామాలలో మంచినీటి కటకట ఏర్పడింది. మొత్తం 103 గ్రామాలలో యీ దుర్భర పరిస్థితి మూలంగా వ్యవసాయకార్మికులకు పనులు లేకుండా పోయాయి. ఈ పరిస్థితివల్ల తాలూకా మొత్తంగా రైతాంగం దారుణ చితికిపోయింది.

ధాన్యం మార్కెట్‌లో వుండి కూడా కరువు ఆసరాగా చేసుకొని దళారీ వ్యాపారులు ధరలు విపరీతంగా పెంచివేశారు. వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు అ ధరలకు ధాన్యం కొనలేక పస్తులకు గురవుతున్నారు.

వ్యవసాయ పెట్టుబడులకు ధాన్యంలు నుండి డబ్బాలు తెప్పించుకొన్న రైతాంగం అని తీర్చే స్థితిలో లేరు. షెడ్యూల్ బ్యాంకులు, భూమి తనఖా బ్యాంకులు సహకార సంఘాలు, తక్కావీదుణాలు తీర్చలేని రైతాంగం తిరిగి అధిక వడ్డీలకు ప్రైవేటు వడ్డీ వ్యాపారులు దొరికిక గురికావలసి వస్తున్నది.

తాలూకాలో యిలాంటి దుర్భర పరిస్థితి ఏర్పడగానే రెవిన్యూ డివిజన్ ఆఫీసు నుండి క్రింది ఉద్యోగులందరూ తాలూకాలో యీ మూలనుండి ఆ మూలవరకు విరామం లేకుండా పర్యటించి రిపోర్టు చేశారు. 73 గ్రామాల్లో బౌండిపోలు పెట్టాలని 10 వేల టన్నుల పశువుల మేత సరఫరా చేయాలని, 15 లక్షల రూపాయల కరువు పనులు ప్రారంభించాలని, 2 లక్షల రూపాయలు తక్కావీ డబ్బులు యివ్వాలని మాత్రం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఇప్పటికి 36 గ్రామాల్లో మాత్రమే బౌండిపోలు తెరవడం, ఈ డిపోలు కూడా ఏదో తతంగంగా తయారయ్యాయి. కరువుపరిస్థితులను ఎట్టుకోలేని పేదలు అదికొంచెమైనకూడా గ్రామాలలో తిరగబడిన సంఘటనలు కూడా వున్నాయి.

తాలూకాలోని పరిస్థితి అదుపు తప్పక ముందే ప్రభుత్వంవారు వెంటనే అన్ని గ్రామాలలో బౌండిపోలుపెట్టి, గ్రామస్థులందరికీ కార్డులద్వారా నియ్యం పంపిణీ చేయటం, అన్ని రకాల బకాయిల వసూళ్లు బాయిదా వేయటం, తిరిగి అప్పులివ్వడం, తాలూకా 4 పంచాయతీ సమితులకు రు. 8 లక్షలు మంజూరుచేసి, తక్కావీ జీతాలిస్తుండడం, సుమారు 50 లక్షల కరువు పనులు ప్రారంభించడంలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టాల్సిందిగా తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ నాళ్ళ రామకృష్ణయ్య, తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ వాకిలెడ్డి మల్లికార్జున రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

పై సహాయ కార్యక్రమాల అమలుకై ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు తగిన పద్ధతులతో పోరాడేందుకు కలసి నిలబడాల్సిందిగా తాలూకాలో ప్రజానీకానికి, ప్రజా సంఘాలకు, రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర బృందంచే కరువు ప్రాంతాల సందర్శన

గుంటూరు, సెప్టెంబరు 19

కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి శ్రీ యస్. యమ్. ముర్షీద్, వ్యవసాయ నిపుణులు శ్రీ యం. అంజనేయులునాయుడు జిల్లా కలెక్టర్ శ్రీ యం. వెంకటరత్నంతో కలసి ఈ నెల 16, 17 తేదీలలో గుంటూరు జిల్లాలోని కరువు ప్రాంతాలైన వినుకొండ, ఈపూరు, పిడుగురాళ్ళ, గురజాల సమితులలో గ్రామాలను సందర్శించారు.

ఈ నిపుణుల బృందం రోడ్డు మరమ్మతు కార్యక్రమాలు, ఎండిపోయిన చెరువులు, పైరులు సందర్శించారు.

16 వ తేదీన కారంపూడి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి శ్రీ యస్. యమ్. ముర్షీద్ 75 వేల రూపాయల అంచనాతో నూతనంగా నిర్మించిన హరిజనకాలనీకి ప్రారంభోత్సవం జరుపుతూ చెన్నకదిలిన అగ్రకులాలకు కాలనీ నిర్మాణం పాఠశాల భవనముల నిర్మాణం కలసివుండేలా గ్రామం చేపట్టవచ్చునని సూచించారు.

వ్యవసాయ నిపుణులు శ్రీ అంజనేయులు నాయుడు కాలనీలో విద్యుత్ దీపాలను ప్రారంభించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం సభకు అధ్యక్షతవహిస్తూ 8 వేల గృహాలు నిర్మితమైన గృహనిర్మాణ కాలనీ నిర్మించి బిడ్డా యని, మరో 8 వేలు అతిత్వరలోనే నిర్మించనున్నట్లు తెలియజేశారు.

నాగార్జునసాగర్ కాల్వల సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ మి. సత్యనారాయణ రావు, నర్సారావుపేట లైన్స్‌క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ 4 కాలనీలు తాము నిర్మించామని మరో రెండు నిర్మించనున్నామని వాగ్దానం చేశారు.

కేంద్ర ప్రభుత్వ విభజన ట్రిబ్యునల్ కరువు ప్రాంతాలకు సంబంధించి ఈపూరు సమితి అధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి సమితి గ్రామాలలో మరో 50 చొప్పున నిర్మించాలని, ఎనిలేవు పేదలకు పుంపాని కల్పించుకు, రోడ్డు పనులు చేపట్టుటకు అనుమతించాలని కోరారు.

సమితిలోని 18 గ్రామాలలో విద్యుత్ సరఫరాకై ఎలెక్ట్రిసిటీ కన్సర్వేటర్ ప్రకటన ప్రారంభించాలనికూడ శ్రీ వెంకటరెడ్డి అభ్యర్థించారు.

పినుకొండ సమితి అధ్యక్షులు శ్రీ కె. అదిశేషయ్య 4 లక్షల రూపాయలు తక్కావీ డబ్బాలక్రింద ప్రభుత్వం చే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

11.32 లక్షల ఎకరాలకుగాను 7 లక్షల యాభై వేల 9 వందల ఎకరాలలో శరీర్‌సంతో దెబ్బతిన్నదని పినుకొండ పంచాయతి సమితి అధ్యక్షులు తెలియచేశారు. (వి.వి.)

పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

ధరల పెరుగుదలను అరికట్టటంలో విఫలమైనట్లయితే, ధరలు, పంపిణీలపైకంట్రోళ్లు విధించవలసి వస్తుందని పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం నేడు హెచ్చరించింది.

అఖిల భారత పుష్పోత్పత్తిదారుల సంస్థ ఏర్పాటుచేసిన విందు సందర్భంగా, కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖకార్యదర్శి శ్రీ వి. కిలాన్ మాట్లాడుతూపై విధంగా తెలియజేశారు.

కంట్రోళ్ళు లేని అవసర వస్తువుల ధరలు ప్రస్తుతం పెరుగుతున్నాయని తెలియజేశారు. ఉదాహరణగా కాగితం ధర పెరుగుతున్నదని అయన పేర్కొన్నాడు.

కొన్ని రకాల వస్తువులకు తాత్కాలికంగా కొరత ఏర్పడినప్పటికి, ధరలు పెరగడం జరుగుకున్నదని, తాత్కాలిక కొరతను అవకాశంగా తీసుకొని ధరలను పెంచడం పరిశ్రమలకు మంచిదికాదని తెలియచేశారు. అందుచేత ధరల పెరుగుదలను అరికట్టటానికి పారిశ్రామిక వేత్తలు కృషిచేయాలన్నారు.

గుత్తపారిశ్రామిక సంస్థల పాత్రను పేర్కొంటూ వాటిపై కొన్ని అంక్షలు విధించినమాట వాస్తవమని. అయితే అధిక సంఖ్యలో పెట్టుబడిదారులను ప్రోత్సహించటమే యిందుకు కారణమని తెలియజేశారు. దేశ పారిశ్రామికాభివృద్ధిలో పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థల పాత్రను తక్కువగా అంచనా వేయటం జరుగలేదన్నారు. కొన్ని రకాల పరిశ్రమలను వారికి కేటాయించడం జరిగిందని. దేశ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ఆ పరిశ్రమలలో వారు తమ నైపుణ్యాన్ని పెంచుకోవచ్చునని చెప్పారు.

బంగ్లాదేశ్‌పై ప్రపంచ సదస్సు చర్చ వివరాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

బంగ్లాదేశ్ పై నిన్న ఇక్కడ ప్రారంభమైన ప్రపంచ సదస్సులో - 6 దేశాలకు చెందిన ప్రతినిధులుపాల్గొన్నారు. రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి, ఆం. డిమార్టన్స్. పయోలిన్ విద్వాంసుడు యెహూదిమెనుహిన్, పెనెలోప్ ఎడ్వర్డ్ కెన్నెడి, అనేక మంది భారతీయ నాయకులు సందేశాలను పంపించారు.

సింహళం పెనెలోప్ గునావార్ధన్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ గుర్తింపు నైతిక విజయాన్నిస్తుందని అన్నారు. బంగ్లాదేశ్ విషాదఘటనలు సింహళం ప్రజలను కదిల్చి వేసిందన్నారు. ఈ ఘటనలు పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారంగా సింహళం ప్రజలు పరిగణించడం లేదన్నారు.

నేపాల్ మాజీ ప్రధాని వి. పి. కోయిరాలా మాట్లాడుతూ స్వాతంత్ర్యయోధులు తమ స్వాతంత్ర్యం కొరకేకాక మానవ ప్రతిష్టను పెంచేందుకు పోరాడుతున్నారని పేర్కొన్నారు.

అనేక లక్షల మంది బెంగాలీ ప్రజలు మూకుమ్మడిగా హత్యకావటాన్ని, మేము అనుమతించం అని నైజీరియా లాయర్సు అసోసియేషన్ ప్రతినిధి అన్నారు.

ఐ. రా. సప్లై పత్తిడి

బ్రిటన్ ప్రతినిధి జార్జి కాట్లిన్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ ప్రజల ప్రజాస్వామ్య వాదులు నెరపే పోరాటంలో తమ తీసుకోవలసిందిగా ఐక్యరాజ్య సమితిపై సహాయత పత్తిడి తేవాలన్నారు.

జపాన్‌లోని పాకిస్తాన్ రాయబారి అభ్యంతరం చెప్పినా మహాసభకు వచ్చిన జపాన్ ప్రొఫెసర్ యూసుయాషినారా మాట్లాడుతూ బంగ్లాదేశ్ సమస్య అసియా యుద్ధంగా మారకుండ చూడాలన్నారు.

తటస్థపక్షం చెందిన క్లోవిస్‌మాస్‌నిడ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ సమస్య భారత పాక్ వివాదం కాదన్నారు. తూర్పు బెంగాల్ ప్రజలకు న్యాయాన్ని నిరాకరించడమంటే జాతీయత విధానాన్ని కొనసాగించడమేనని విషయాన్ని గుర్తించవలసిందిగా పశ్చిమ పాక్ ప్రజలకు అయన విజ్ఞప్తి చేశారు.

ఇంగ్లాండ్ ప్రతినిధి ఎ. అర్. మల్లిక్ ప్రసంగిస్తూ పాకిస్తాన్ సైన్యం అత్యాచారాలను ఖండించారు. సూర్యుడు ఉదయించడం ఎంత వాస్తవమో బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం అంత వాస్తవం అని అన్నారు.

అఫ్ఘన్ ప్రజల సంఘీభావం

అఫ్ఘన్ ప్రతినిధి మాట్లాడుతూ అఫ్ఘనిస్తాన్ ప్రజల సంఘీభావం తూర్పు బెంగాల్ ప్రజలకు వుంటుందని హామీ యిచ్చారు.

అస్ట్రేలియా ప్రొఫెసర్ జాన్ డూన్‌కాన్ మాట్లాడుతూ పేక్ మజిస్టీర్ రక్షాక్షకను ఓడించాలనే డిమాండ్‌ను పునరుద్ఘాటించారు. పాకిస్తాన్‌కు అన్నిరకాల ఆయుధ సహాయాన్ని నిలిపివేయాలని కోరారు.

ప్రజలు వత్తిడిచేసినప్పటికి మానవ హత్యాకాండకు అమెరికాప్రభుత్వంతోడ్పడటం పట్ల న్యూయార్క్ ప్రొఫెసర్ స్టాన్లిహాఫ్మన్ విచారాన్ని వ్యక్తం చేశారు.

బ్రిటన్ కామన్స్‌సభ సోషలిస్టు సభ్యుడు ఫ్రెడ్ ఎలన్స్ తన ప్రసంగాన్ని తైబంగ్లా నినాదంతో ముగించాడు.

ప్రెంచి మానవ హక్కుల కమిటి అధ్యక్షులు దెనియర్ మేయర్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో పాశవిక తర్కలు యుద్ధంపై నాజీలు దాడిని మరపిస్తున్నదన్నారు.

యుగోస్లావియా శాంతిసమితి ప్రతినిధి నాడెజ్‌డ్రవెమోనిన్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ ప్రజలకు స్వయంనిర్ణయాధికారాన్ని యివ్వాలని పేర్కొన్నారు.

ఆహార ధాన్యాల అపారనష్టం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

ప్రజలు తాము తుడిచిపెట్టి ఆహారాన్ని సంపూర్ణంగా జీర్ణంచేసుకోలేకపోవడంవల్ల ఖరీదు ఏటా లక్షలాది ఉన్నుల ఆహారాన్ని నష్టపోతోందని ఒక అమెరికన్ శాస్త్రవేత్త తెలియజేశారు.

"మానవ జీవితంలో నీటి" అనే అంశంపై 5 రోజులపాటు జరిగిన సదస్సులో ప్రసంగిస్తూ ఆ శాస్త్రవేత్త పై విధంగా తెలియజేశారు. ప్రజలకు కడుపునిండా తిండి లేదు దీనితో ఈ నష్టం అపారమని అయన అభిప్రాయపడ్డారు.

అవసరమైన పీచు భాగాలంపల్ల వారికవసరంలో జీర్ణవ్యాధులు పెద్దయెత్తున వస్తున్నాయనీ, ప్రజల్లో జీర్ణక్రియ సక్రమంగా లేదనీ అమెరికన్ శాస్త్రవేత్త, అమెరికన్ ప్రొఫెసర్ రోజర్ రెవెల్లి తెలియజేశారు.

రిజర్వుబ్యాంక్ ఉద్యోగుల ఆందోళన

మద్రాసు, సెప్టెంబరు 17

ఈ రోజు మధ్యాహ్నం రిజర్వు బ్యాంకు 3 వ తరగతి ఉద్యోగులు నిరాందళన మేరకు పని ఉద్యమాన్ని పాటించారు.

జీతాలకొత్త ఉత్తర్వును అమలుపరచటాన్ని అవుచేయడానికి మేనేజిమెంటుతో విరామకరించడంలో తాము తీవ్రవర్య చేపట్టాల్సి వచ్చిందని రిజర్వుబ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నేడొక ప్రకటనలో తెలియచేసింది.

అమెరికాకు ఆఫ్రికా సెంట్రల్ బ్యాంకుల విజ్ఞప్తి

రాబర్ట్, సెప్టెంబరు 17

దిగుమతులలో పరిశీలనం కోసం నిధులను తమ దేశాలకు వత్తిడి చేయవలదని ఆఫ్రికా సెంట్రల్ బ్యాంకుల ఆసోసియేషన్ నేడు అమెరికాకు విజ్ఞప్తి చేసింది.

మొరాకో సెంట్రల్ బ్యాంకు గవర్నరు సిద్దిమోహి హాసన్ జెన్ ఎల్ మెహరీ నేతృత్వాన యీ సమస్యను తెలియజేశారు.

అమెరికా ఆర్థిక సహాయం

వాషింగ్టన్, సెప్టెంబరు 16

తాను కాంగ్రెసుపార్టీలో చేరే యోచన లేదని సిండికేట్ నాయకులు డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పాడు.

అవిద్యాత్మ కాంగ్రెసుపార్టీలో వున్నప్పుడు బలపరిచిన విధానాలను వ్యతిరేకించిన తమ పార్టీనాయకులను విమర్శిస్తూ తాను చేసిన ప్రకటన కొంత కల్లోలాన్ని సృష్టించినది అని చెప్పాడు.

పేద రాష్ట్రాలకు సవరణను ప్రతికూల యోజనాన్ని పరిశీలనకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బలపరుస్తున్నానని అయన చెప్పాడు.

మైత్రీ ఒప్పందాన్ని గూర్చి బలపరుస్తూ నానని. ఇది యాహ్యాఖాన్ తన దిమ్మను దించిందని అన్నాడు.

ఒప్పందం కుదుర్చుకొని సుమారు భారత దేశానికి స్నేహితులేలేరు. ఇప్పుడు ఒప్పందం వుంది.

విదేశీ ఆయిల్ కంపెనీల జాతీయానికై డిమాండ్

తిరువనంతపురం, సెప్టెంబరు 17

వ్యవసాయ, పరిశ్రమ రంగాలను, విదేశీ ఆయిల్ కంపెనీలను, విదేశీ బాణిజ్యాన్ని జాతీయం చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, యూత్ కాంగ్రెస్ కేరళశాఖ నేడిక్కడ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

స్వార్థపరివర్గాల ప్రయోజనాలకుమాత్రమే సహాయపడే మిశ్రమ ఆర్థిక విధానాన్ని కొనసాగించడంవల్ల దేశానికి ప్రయోజనం వుండదని ఆ తీర్మానం పేర్కొన్నది.

ఆత్మత్తి, పరిశ్రమ రంగాలను ప్రభుత్వం తన అదుపులో పెట్టుకునే విధంగా ఆర్థిక రంగంలో మార్పులు తీసుకురావాలని, నష్టాలు ప్రాంత ఆస్తులపై పరిమితిని విధించడంలో ఆస్యాం జరగరాదని, ఈ దుర్య ద్వారా లభించిన ధనాన్ని నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి వినియోగించాలని, తక్కువ అప్పులో అధునిక గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం ఒక సమగ్ర పథకాన్ని రూపొందించాలని ఆ తీర్మానం కోరింది.

అధికధరల సమస్యను ప్రస్తావిస్తూ, దొంగవ్యాపారస్తులకు, అధికారులకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు నిర్వహించాలని ప్రభుత్వం మ్యాతమే అయితే అధికధరలను అరికట్టగలదని ఆ తీర్మానం పేర్కొన్నది.

కాంగ్రెసులో చేరే ప్రయత్నాలులేవు

రామ్‌సుభాగ్ సింగ్

మీరట్, సెప్టెంబరు 16

తాను కాంగ్రెసుపార్టీలో చేరే యోచన లేదని సిండికేట్ నాయకులు డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పాడు.

అవిద్యాత్మ కాంగ్రెసుపార్టీలో వున్నప్పుడు బలపరిచిన విధానాలను వ్యతిరేకించిన తమ పార్టీనాయకులను విమర్శిస్తూ తాను చేసిన ప్రకటన కొంత కల్లోలాన్ని సృష్టించినది అని చెప్పాడు.

పేద రాష్ట్రాలకు సవరణను ప్రతికూల యోజనాన్ని పరిశీలనకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బలపరుస్తున్నానని అయన చెప్పాడు.

మైత్రీ ఒప్పందాన్ని గూర్చి బలపరుస్తూ నానని. ఇది యాహ్యాఖాన్ తన దిమ్మను దించిందని అన్నాడు.

ఒప్పందం కుదుర్చుకొని సుమారు భారత దేశానికి స్నేహితులేలేరు. ఇప్పుడు ఒప్పందం వుంది.

వార్తా పత్రికల బిల్లుకు సవరణ

శ్రీ శశిభూషణ్ ప్రకటన

ఇందోర్, సెప్టెంబరు 18

దేశంలోని అన్ని వార్తా సంస్థలను ప్రభుత్వ కార్పొరేషన్‌లుగా మార్చాలని సూచిస్తూ తాము పార్లమెంటులో సవరణను ప్రతిపాదిస్తామని కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ శశిభూషణ్ నేడిక్కడ అన్నారు.

ఇటీవల ప్రతిపాదించిన ఎత్తిక యాజమాన్య కేంద్రీకరణ బిల్లునుగూర్చి ప్రస్తావిస్తూ అయన పై విధంగా చెప్పాడు.

భారతదేశాన్ని స్వయం సమృద్ధి స్థితి నుంచి దిగుమతి చేసుకునే స్థితికి ప్రయత్నించే సామ్రాజ్యవాద దేశాలవల్ల జాగ్రత్త వహించాలని అయన హెచ్చరించాడు.

భారత దేశాన్ని పూర్తిగా ఇతరులు తమకి సామ్రాజ్యవాద దేశాలు ప్రయత్నిస్తున్నాయని అయన అన్నాడు.

గోవా స్పీకర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్శన

హైదరాబాద్, సెప్టెంబరు 18

గోవా శాసనసభ స్పీకర్ శ్రీ గోపాలం కామత్ యీ నెల 16 న నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించారు

సాధ్యమైనంత త్వరలో కృష్ణానదీ జలాల వివాదం పరిష్కారం కాగలదనీ, తద్వారా సామాన్య ప్రజల సౌఖ్యంకోసం దేశంలోని వనరులు పూర్తిగా ఉపయోగించబడగలవని ఆశిస్తున్నాను అని అయన చెప్పాడు.

అయన నాగార్జున కొండ మ్యూజియం కూడా చూశారు.

విద్యార్థులపై బాష్పవాయువు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

కోపోద్రిక్తులైన కాలేజి విద్యార్థులు సమూహంపై నేడు ఉరుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. దక్షిణ ఢిల్లీలో దయాళ్‌సింగ్ కాలేజీకెదురుగా ట్రాఫిక్‌ను స్తంభింపజేసి విద్యార్థులు పోలీసులపై రాళ్ళు విసరడంతో వారిని చెదరగొట్టడానికి అవస్థపడవలసి వచ్చింది.

విదేశీ నూనె కంపెనీలపై చర్యలకు యోచన

లాభాలను తరలించకుండా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

అధికంగా డివిడెండ్లను ప్రకటించడం ద్వారా పెద్దయెత్తున లాభాలను తరలించకుండా పోకుండా విదేశీ కంపెనీలపై ఆంక్షలు తీసుకొనేందుకుగల అవకాశాల గురించి కేంద్ర పెట్రోలియం రసాయనాలశాఖ, ఆర్థికశాఖతో చర్చలు జరుపుతున్నది.

కేంద్ర పెట్రోలియం రసాయనాలశాఖ మంత్రి శ్రీ పి.సి. సేథీ నేడు పైవిషయాన్ని యు. యన్. ఐ. విలేకరికి తెలియచేశారు.

ఇటీవల విదేశీ నూనె కంపెనీలు అధికంగా డివిడెండ్లను ప్రకటించి, విల్వవున్న నిధులను తరలించుకొని పోతున్నట్లు ప్రభుత్వానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నదని అయన తెలియచేశారు.

ఆర్థిక శాఖతో జరుపుతున్న సంప్రదింపులు ముగిసిన అనంతరం, ఈ విషయంపై ఒక నిర్ణయం చేయడం జరుగుతుందని చెప్పారు.

విదేశీ నూనె కంపెనీలను జాతీయంచేసే విషయంతోసహా - వాటిలో సమాన భాగస్వామ్యాన్ని పొందేవిషయాన్నికూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అయన తెలిపారు.

అయితే ప్రత్యామ్నాయంగా కూడా యిల్ రిఫయినరీ చేసుకొనేందుకు చేస్తున్న ప్రయత్నాల పరిశీలాన్ని బట్టి ఈ విషయపై ఆధారపడివుంటుందని అయన తెలియచేశారు.

మూసిన ఫ్యాక్టరీలను తెరిపించటానికి కృషి

శ్రీ రెడ్డి ప్రకటన

దుర్గాపూర్, సెప్టెంబరు 18

పశ్చిమ బెంగాల్‌లో మూసివేయబడిన ఫ్యాక్టరీలను, తిరిగి తెరిపించాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని పశ్చిమబెంగాల్ వ్యవహారాల కేంద్ర మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే తెలియజేశారు.

నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో అయన మాట్లాడుతూ పై విషయాన్ని తెలియజేశారు.

కరణాష్టల సమస్యను ప్రస్తావిస్తూ గత 24 సంవత్సరాలలో తూర్పు బెంగాల్ నుండి 80 లక్షల మంది యీ రాష్ట్రానికి వచ్చారని అన్నాడు. గత 6 నెలలుగా మరో 85 లక్షల మంది వచ్చారని అన్నాడు. ఈ కారణంగా అభివృద్ధి పథకాలను నిర్దిష్టమైన స్వరూపం యివ్వలేకపోతున్నామని తెలియ చేశారు.

కేంద్ర ఉక్కు భారీ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం మాట్లాడుతూ దేశంలో పోలీసింగ్ స్థానానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో వున్నదని అన్నాడు. అయితే గుత్త పారిశ్రామికవేత్తలు, అభివృద్ధి నిరోధకశక్తులు ఇందుకు ఎల్లప్పుడూ తమ రోధాలు లేవదీస్తూ వుంటారని అయనన్నాడు.

ఉక్కు, ఇనుము అక్రమ మళ్ళింపులు

—కేంద్ర మంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ఉక్కు, ఇనుములకు అనుమతి పొందిన వ్యక్తులు అక్రమంగా మళ్ళించడాన్ని శిక్షార్హమైనదిగా పరిగణించి. అత్యవసర వస్తువుల చట్టంక్రింద, అక్రమంగా ఇదివీ చేసినవారిని శిక్షించడం జరుగుతుంది.

కేంద్ర ఉక్కుగనుల శాఖకు సంబంధించిన పార్లమెంటు సంప్రదింపుల కమిటీ సమావేశంలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి శ్రీ మోహనకుమారమంగళం పై విషయాన్ని తెలియజేశారు.

ఉక్కు పంపిణీని క్రమబద్ధం చేసే సమిత్తం ఉక్కు కడ్డీలు, అదితాలను క్రమబద్ధం చేయాలనీ పంపిణీ విధానం క్రిందికి తేవడితాయని తెలిపారు.

దీనితో 90 శాతం 95 శాతం వరకు ఉక్కు ఉత్పత్తులను కంట్రోళ్ళ క్రింద తెచ్చినట్లే కాగలదని చెప్పారు.

పంపిణీ పద్ధతులన్నిటి సమిత్తం చేసే సమిత్తం హైదరాబాద్. కార్పొరేషన్లలో వాంతీయ కార్యాలయాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం దిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసులలో యిలాంటి కార్యాలయాలు వున్నాయి.

గనులలో పిల్చల ఏర్పాట్లను చేసిన ఏర్పాట్లను పరిశీలించటాన్నికూడా తీవ్రతరం చేయనున్నట్లు చెప్పారు.

దూర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో పైకప్పు కూలిపోవడంపై విరోధిన జరిపిన లూంకాకమిటీ సిఫారసులపై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కర్మాగారంలోని మరమ్మత్తులు, ఒకటి రెండు రోజుల్లో పూర్తికాగలవని తెలియజేశారు.

బోకారో ఉక్కుకర్మాగారం నిర్మాణాన్ని త్వరితపరిచే సమిత్తం రద్దుచేయడం జరుగుతుందని చెప్పారు.

పెట్టుబడిదార్లకు సలహాలిచ్చే సంస్థ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

మధ్యతరగతి సంక్షేమం రంగంలో పెట్టుబడి పెట్టేవారికి సలహా, సహకారాలను అందజేసే నిమిత్తం న్యూఢిల్లీలో ఒక సంస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈసంస్థకు రకరకాలైన ఒక ప్రాంచి వుంటుంది